

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 21 | డిసెంబర్ | 2025 | పేజీలు : 21




మిగిలి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గద్దెల విస్తరణ, పున:ప్రతిష్ఠాపన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ లు నిత్యం పర్యవేక్షిస్తూ మహాజాతర పనులను ముమ్మరం చేసేలా అధికారులకు ఆదేశాలిస్తున్నారు. గద్దెల ప్రాంగణం విస్తీర్ణం చేయడంతోపాటు సమ్మక్క సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్ద రాజు గద్దెల చుట్టూ శిలలపై చరిత్రతో కూడిన బొమ్మలు చెక్కబడ్డాయి. ఈ పనులన్నీ జనవరి మొదటి వారంలో పూర్తయ్యేలా అధికారులు పనులు ముమ్మరం చేస్తున్నారు.

కొనసాగుతున్న గద్దెల విస్తరణ పనులు

జనవరి మొదటి వారంలో పూర్తికావచ్చనే అంచనా

24న గోవిందరాజులు, పగిడిద్ద రాజుల గద్దెల ప్రతిష్ఠాపన!

ఎప్పటికప్పుడు మంత్రుల పర్యటనలు, పర్యవేక్షణలు

# మేడారం జాతర @38 రోజులు



### భారీ శిలలపై 7వేల చిత్రాలు..

ములుగు/తాడ్వాయి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య : ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం మహాజాతరకు ఇంకా 38రోజులే

మేడారం గద్దెల ప్రాంగణం కొత్తరూపు దిద్దుకోనుంది. గత మహాజాతరలకంటే ఈసారి అద్భుతంగా కన్నులవిందు చేయనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని రాయచోటి నుంచి తెప్పించిన భారీ శిలలకు ఆళ్లగడ్డలో రూపం దాల్చి అక్కడ ప్రత్యేక బొమ్మలను తయారు చేయించి ములుగు జిల్లా మేడారంకు 600ల కిలోమీటర్ల మేర ప్రయాణించి తీసుకువచ్చారు. ఆదివాసీ సంస్కృతీ, సాంప్రదాయాలు, సమ్మక్క, సారలమ్మల చరిత్ర, మూలాలు, గోత్రాలను పాలరాతి శిలలపై అబ్బురపడేలా చెక్కారు. ఒక్కో చిత్రం ఒక్కో చరిత్ర చెబుతుంది. వారి బొట్టు, , వారి గోత్రనామాలు,

మిగతా 2లో..

## ఐనవోలు జాతరలో భక్తుల సౌకర్యార్థం పటిష్ట ఏర్పాట్లు

జాతరను ప్రశాంతంగా, విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జనవరి 13 నుండి ప్రారంభమయ్యే ఐనవోలు జాతరపై ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లతో కలసి అధికారులతో సమీక్షించిన మంత్రి కొండా సురేఖ



8 లో

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియంకు స్వాగతం అంటూ వెలిసిన ఫ్లెక్సీ



2 లో

ఫ్లెక్సీ తొలగింపుపై బీఆర్ఎస్ నాయకులకు అధికారుల మధ్య వాగ్వాదం

పార్టీ మారిన కడియం బీఆర్ఎస్ గుర్తింపును వాడుకోవడం సరికాదు

కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు



## వామ్మో చలి... పులి!

సింగిల్ డిజిట్ కు పడిపోయిన ఉష్ణోగ్రతలు

ఉదయం 9 అయినా తగ్గని చలి

పాఠశాలకు వెళ్లలేక విద్యార్థుల ఇబ్బందులు

2 లో






7 లో

జనవరి లో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని

## విజయవంతం చేయాలి

ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## వయోవృద్ధుల ఉచిత న్యాయ సేవల శిబిరం ప్రారంభం

ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ



2 లో

# వామ్మో చలి.. పులి..!

ములుగు రూరల్, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య : విపరీతమైన చలికి జనం గజగజమంటున్నరు. జిల్లాలో వాతావరణం లో ఉష్ణోగ్రతలు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులకు గువుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు అవస్థలు పడుతు న్నారు. ములుగు జిల్లాలో చలి తీవ్రత ప్రజలను గజగజ వణికిస్తో ంది. శనివారం తెల్లవారుజామున జిల్లా కేంద్రంలో కనిష్ఠ ఉష్ణోగ్రత సింగిల్ డిజిట్కు పడిపోయి 8డిగ్రీల సెల్సియస్ గా నమోదైంది. ఆశ్చర్యకరంగా ఉదయం 9 గంటలు దాటినా చలి తీవ్రత తగ్గలేదు. దట్టమైన పొగమంచు, చలి గాలులతో రహదారులపై జనసంచారం తగ్గిపోయింది. ద్విచక్ర వాహనదారులు, రోజువారీ కూలీలు శాలు వాలు, స్వెట్టర్లు ధరించి బయటకు రావాల్సి వచ్చిందని, గ్రామీణ ప్రాంతాల్లో మంటలు వేసుకుని చలిని తట్టుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. చలి తీవ్రత కారణంగా చిన్నపిల్లలు స్కూళ్లకు వెళ్లలేక ఇబ్బందులు పడుతుండగా, పాఠశా లల్లో ఉదయపు హాజరు తగ్గిన ట్లు సమాచారం. వృద్ధులు, అనారో గ్యంతో బాధపడుతున్న వారు ఎక్కువగా ప్రభావితమవుతుండ టంతో జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలతో ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రానున్న కొన్ని రోజులు కూడా చలి తీవ్రత ఇదే విధంగా కొనసాగనుండటంతో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. సింగల్ డిజిట్ టెంపరేచర్ చాలా అరుదు అని, ఇంత తక్కువ ఉష్ణోగ్రత నమోదు అనేది గతంలో చూడలేదని స్థానికులు చెబుతున్నారు.

## వయోవృద్ధులకు ఉచిత న్యాయ సేవల శిబిరం ప్రారంభం

### ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ




వరంగల్ లీగల్ డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని డిఆర్‌ఓ కార్యాలయంలో వయో వృద్ధుల సంక్షేమం కొరకు న్యాయ సేవల శిబిరాన్ని వరంగల్ జిల్లా



ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రులు వృద్ధుల సంరక్షణ మన సామాజిక, చట్టపరమైన బాధ్యతని,ఈ ఉచిత న్యాయ సేవా శిబిరం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, ఇది మన ఇంట్లో ఉన్న వృద్ధులకు మనం ఇచ్చే భరోసా అని, వృద్ధులలో ఆత్మగౌరవం తగ్గకూడదన్నారు.నేటి సమాజంలో మారుతున్న జీవనశైలి వల్ల చాలామంది వృద్ధులు ఒంటరితనాన్ని, నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటున్నా రని, దీనిని దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం 2007లో తల్లిదం డ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. వయోవృద్ధులు పోషణ పొందే హక్కు, ఆస్తి రక్షణ, తక్షణ పరిష్కారం మొదలగు హక్కులు కలిగి ఉన్నారని వివరించారు.ఏ వృద్ధుడూ ఆకలితోనో, ఆత్మాభిమానం దెబ్బతిని రోడ్డు మీద నిలబడకూడదన్న దే న్యాయ సేవ సంస్థల సంకల్పం అని తెలిపారు.వయోవృద్ధులకు ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా ఈ న్యాయ సేవా శిబిరాన్ని సంప్రదించి, ఉచిత న్యాయ సలహాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, ఆర్.డి.ఓ. టి.సుమ, డి.ఏ.ఓ.ఫణి కుమార్, న్యాయవాది యస్.కుమార్, పారా లీగల్ వాలంటీర్ ఆలేటి డార్కస్,వరంగల్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, అధ్యక్షులు మల్లారెడ్డి, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర @ 38 రోజులు

మొదటి పేజీ తరువాయి..

వారి చారిత్రక ఆనవాళ్లు.. వారి కట్టు, వారి సంస్కృతి, ఇలా.. ఎన్నో విశేషాలతో కూడిన 7వేలకు పైగా బొమ్మలను రాతి శిలలపై చెక్కారు. ఇప్పటికే పనులు ఒడశకు చేరుకోగా కొంత రూపం కూడా వచ్చింది. గద్దెల సాలారం (ప్రాంగణం) చుట్టూ పెద్దపెద్ద శిలలతోపాటు వెదురుబొంగుల రూపంలో ఉన్న చత్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

## 24న గోవింద, పగిడిద్ద రాజుల ప్రతిష్ఠాపన

ములుగు జిల్లా మేడారంలో ఒకేవరుసలో అమ్మవార్ల గద్దెల నిర్మాణం చేపడు తున్న అధికారులు ఇప్పటికే గోవిందరాజులు, పగిడిద్ద రాజుల గద్దెల నిర్మాణం



పూర్తయింది. గద్దెల చుట్టూ అద్భుతమైన శిలలు ఏర్పాటు చేశారు. వాటిపై ఆయా గద్దెలకు సంబం ధించిన చరిత్ర ఆనవాళ్లను చెక్కారు. ముఖ్యంగా ప్రతీ రాతిశిల్పంపై ప్రకృతికి సంబంధించిన చిత్రాలే అధి కంగా ఉంటాయి. అడవు ల్లోని జీవరాశులను ఆదివా సీలు మచ్చికచేసుకొని కలిసి జీవనం సాగించిన చరిత్ర కనబరుస్తోంది. పులి, జింక, ఏనుగు, దుప్పి, వాటి కొమ్ములు, ఆయుధాలు, ఇలా ఎన్నో విశేషాలను సంతరించుకున్నాయి. భారతీయ సనాతన ధర్మంలోని కొన్ని గుర్తులు కూడా ఈ శిలలపై దర్శనం కావడం విశేషం. ఈనెల 24న గోవిం దరాజులు, పగిడిద్ద రాజుల గద్దెల పున: ప్రతిష్ఠాపన కార్యక్రమాలను పూజారు లు నిర్వహించనున్నట్లు సమాచారం. మొత్తంగా మేడారం తల్లుల చరిత్ర విశ్వవ్యాప్తం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో జరుగుతున్న పనులను చూసిన భక్తులు తమ



సెల్ఫోన్లలో ఆ చిత్రాలను బంధించుకుంటు న్నారు. అద్భుతంగా, అద్వితీయంగా నిర్మాణమవుతున్న మేడారం గద్దెల ప్రాంగణంతోపాటు కూడళ్లలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న ఆదివాసీల చిత్రాలు భక్తులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. 2026జనవరి 28 నుంచి 31వరకు జరిగే మేడారం మహాజాతరకు కోటిన్నర మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. అందుకు గాను తాగునీరు, వసతి, జంపన్నవాగు వద్ద స్నానఘట్టాలు తదితర ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. అదేవిధంగా మేడారంలో రోడ్లన్నీ నాలుగు లైన్లుగా విస్తరిస్తున్నారు. మొత్తంగా ఈసారి మహాజాతర భక్తులకు వీనులవిందు చేయనుందని సంబురపడుతున్నారు.



# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియంకు స్వాగతం అంటూ వెలిసిన ఫ్లెక్సీ

## రంగప్రవేశం చేసిన పోలీసులు,బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య): పార్టీ మారిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును వాడుకోవడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్ కు ఇచ్చిన అఫిడవిట్ లో తాను పార్టీ మారలేదని బీఆర్ ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయలేదని రాసి ఇవ్వడం జరిగింది.ఈ విషయంపై స్పందించిన బీఆర్ఎస్ నాయకులు శనివారం తిరుమల నాథ స్వామి దేవస్థాన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి కడియం వస్తున్నారని తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట మా బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్వాగతం,సుస్వాగతం అనే ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ ఫ్లెక్సీని తొలగించడానికి సిబ్బందితో వచ్చారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకులకు మున్సిపల్ కమిషనర్ కు కొంత వరకు వాగ్వాదం జరిగింది.పోలీసులు రంగ ప్రవేశం చేసి ఫ్లెక్సీని తొలగించే ప్రయత్నం చేయగా అధికారులు జులుం నశించాలంటూ బీఆర్ఎస్ నాయకులు ఫ్లెక్సీ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారగా పోలీసులు రంగప్రవేశం చేయడంతోమున్సిపల్ సిబ్బంది ఫ్లెక్సీని తొలగించగా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీఆర్ఎస్ నాయకుల కష్టంతో ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని గతంలో చెప్పి ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నాననిచెప్పుకోవడం సిగ్గు చేటన్నారు.కడియం కు దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ కండువా



కప్పుకొనిప్రజల మధ్య తిరగాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కమిషనర్ పార్టీ ఏజెంటుగా వ్యవహరిస్తూ ఫ్లెక్సీ తొలగించడం సరికాదన్నారు.అనంతరం తమబీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చించిన కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు స్థానిక సీఐ వేణుకు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్,బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కనకం గణేష్,జిల్లా స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి, మాజీ కుడా డైరెక్టర్ ఆకుల కుమార్,మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,మాజీ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి,నాయకులు బంగ్లా శ్రీనివాస్,పెసరు సారయ్య,కుంభం కుమారస్వామి, ఆకారపు అశోక్,మునిగెల రాజు,ఒగ్గు రాజు, శ్రీనివాస్,గుర్రం చిట్టిబాబు,గాదె రాజు, గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.






# 22న ప్రకృతి విపత్తులపై మాక్ డ్రిల్

**సమ్మయ్య నగర్, రెడ్డిపురం ప్రాంతాల్లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎస్డీఆర్ఎఫ్ మాక్ డ్రిల్**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ప్రకృతి విపత్తులపై మాక్ డ్రిల్ నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం**



హనుమకొండ టౌన్, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు రెస్క్యూ బృందాల సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్లు, వైద్య సహాయం అందించే విధానంపై ఈనెల 22వ తేదీన హనుమకొండ సమ్మయ్య నగర్, రెడ్డిపురం ప్రాంతాలలో మాక్ డ్రిల్( ఎక్సర్సైజ్ ) ను నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎస్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఈ నెల 22న నిర్వహించే మాక్ ఎక్సర్సైజ్ లో భాగంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వరద ప్రభావిత ప్రాంతాలు, పునరావాస కేంద్రాల్లో వరద ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు కల్పించే వసతులు, చేయాల్సిన ఏర్పాట్ల బాధ్యతలను అధికారులకు కేటాయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విపత్తుల సమయంలో జరిగే సంఘటనలపై ఈ నెల 22న నిర్వహించే మాక్ డ్రిల్ గురించి సమ్మయ్యనగర్ ప్రాంత ప్రజలకు తెలియజేయాలని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డిని ఆదేశించారు. మాక్ డ్రిల్ నిర్వహించే ప్రాంతాలకు సంబందించిన రూట్ మ్యాపును సిద్ధం చేయాలన్నారు. పునరావాస కేంద్రాల (రిలీఫ్ క్యాంపు)లో ప్రజలకు భోజనం, తాగునీరు, ఇతర వసతులను కల్పించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. రిలీఫ్ క్యాంపులో పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. మాక్ డ్రిల్ సందర్భంగా సమ్మయ్య నగర్ ప్రాంత ప్రజలతో ప్రకృతి విపత్తులపై అవగాహన కల్పించాలని అన్నారు. మాక్ డ్రిల్ నిర్వహించే సమ్మయ్య నగర్, రెడ్డిపురం చెరువు వద్ద అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 22వ తేదీన నిర్వహించే మాక్ ఎక్సర్సైజ్ సమ్మయ్య నగర్, రెడ్డిపురం లలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని పేర్కొన్నారు. మాక్ ఎక్సర్సైజ్ లో భాగంగా వరద ప్రభావిత ప్రాంతమైన సమ్మయ్య నగర్ నుండి ప్రజలను ఎస్వీ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలిస్తారు. అదేవిధంగా రెడ్డిపురం చెరువు వద్ద వరద ప్రవాహంలో చిక్కుకున్న వారిని రెస్క్యూ బృందాలు బోట్ సహాయంతో రక్షించి పునరావాస కేంద్రానికి తరలిస్తారు. పునరావాస కేంద్రంలో భోజనం, తాగు నీరు, వైద్య సేవలు, తదితర సదుపాయాలను మాక్ ఎక్సర్సైజ్ లో అధికారులు కల్పిస్తారు. సమావేశంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై వి గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, హనుమకొండ ఏసిపి నరసింహారావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సు దర్శన్ రెడ్డి, ఎస్డిఆర్ఎఫ్ అధికారి రవి చౌహాన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ను అభినందించిన ఎమ్మెల్యే

**సిద్దిపేట ఎమ్మెల్యేను కలిసిన ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు**

ఏటూరునాగారం,డిసెంబర్ 20,మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబును మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అభినందించారు. ఈ మేరకు ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు,ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లు హైదరాబాద్ లో మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావు ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబును అభినందించి,శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై భారీ విజయం సాధించటం మంచి పరిణామమని, రాబోయే రోజుల్లో జడ్పీటిసి,ఎంపీపీ లను ములుగు జిల్లాలో కైవసం చేసుకుని జడ్పీ పీఠం దక్కించుకోవాలని ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబుకు సూచించారు.

## గీసుగొండ ఎంఈఓ గా రవీందర్



గీసుగొండ డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ ఎంఈఓ గా రవీందర్ శనివారం భాద్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన మచ్చపూర్ హైస్కూల్ గెజిటెడ్ ఎచ్ ఎం గా పని చేస్తున్నారు. గతంలో రవీందర్ హాసన్ పర్తి ఎంఈవో గా 6 సంవత్సరం లు,సంగెం,గీసుగొండ ఎం.ఎన్.ఓ గా పనిచేశారు.

## ఈ నెల 22 న నిర్వహించే గ్రీవెన్స్ రద్దు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ : ఈ నెల 22 న అన్ని గ్రామ పంచాయతీ లలో జరిగే మొదటి సమావేశం లో భాగం గా సర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ, తహసీల్దార్ లు పర్యవేక్షణ చేయవలసి ఉంటుందన్నారు అందువల్ల ఈ నెల 22 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని కోరారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాలుగవ మహాసభలు విజయవంతం చేయాలి

**ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**



మహా ముత్తారం డిసెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర 4వ మహాసభల ను విజయవంతం చేయాలని కనపత్రాలను ఆవిష్కరించారు తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు పూర్తి కాబోతున్నది రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజలు 40, సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేశారు ఈ క్రమంలో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారు వ్యక్తులుగా శక్తులుగా సంస్థలుగా తెలంగాణ సమాజం సంవాదం నడిపింది సంభాషించింది రగిలిపోయింది మొదటి దశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఉద్యోగుల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు 360 మంది విద్యార్థులు పోలీసు తూటాలకు బలయ్యారు తర్వాత కాలంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడుతూ తెలంగాణ ఆకాంక్షలు సజీవంగా ఉంచారు. 90వ దశకంలో దేశవ్యాప్తంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు మరోసారి ఎజెండ పైకి వచ్చింది. ఈ నేపథ్యంలో తెలుగు నేలలో ప్రధాన విప్లవ పార్టీ గా ఉన్న పీపుల్స్ వార్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బలపరిచే డాక్యుమెంట్ను విడుదల చేసింది ఆ డాక్యుమెంట్ ప్రజలను మేధావులను కళాకారులను విశేషంగా ప్రభావితం చేసింది భువనగిరి డిక్లరేషన్ సూర్యాపేట డిక్లరేషన్ వరంగల్ డిక్లరేషన్లు తెలంగాణ సమాజం లొ పెద్ద కదలికను తీసుకువచ్చాయి మేధావులు ఒకవైపు కవులు కళాకారులు మరోవైపు సాహిత్య కృషి చేశారు తెలంగాణ జన సభ తెలంగాణ ఐక్యవేదిక తెలంగాణ మహాసభ తెలంగాణ సంస్కృతి వేదిక తెలంగాణ స్టడీ ఫోరం వంటి సంస్థలు ఏర్పాడి నిర్మాణాత్మక కృషి చేశాయి 2001లో కొందరు పార్లమెంటరీ రాజకీయ నాయకుల తెలంగాణ ఉద్యమంలోకి ప్రవేశించి తమ ప్రయోజనాల కోసం ఉద్యమాన్ని ఉపయోగించుకున్నారు 2004లో అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి హత్యలు దాడులు బెదిరింపులు అరెస్టులు కొనసాగించారు. పార్లమెంటరీ రాజకీయ నాయకులు కూడా అనేక పరిమితులు విధించారు ఈ కారణాల వల్ల తెలంగాణ ఉద్యమంలొ స్తబ్దత ఏర్పడింది ఇది గమనించిన ఉద్యమకారులు తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ గా ఏర్పడి క్షేత్ర స్థాయి ఉద్యమాలకు పూనుకున్నారు అమరుడు గద్దర్ నాయకత్వంలో ఉద్యమకారులందరూ తెలంగాణ వ్యాప్తంగా శాంతియాత్ర చేశారు ఈ కాలంలోనే రాజశేఖర్ రెడ్డి మరణం కేసీఆర్ ఆమరణ దీక్ష తెలంగాణ సమాజంలో కదలిక తీసుకువచ్చింది కేంద్ర ప్రభుత్వం 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలు పెడుతున్నట్లు ప్రకటించి వెనువెంటనే వెనక్కి తగ్గింది ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ ఏర్పడింది రాజకీయ జేఏసీ ఉనికి లోకి వచ్చింది మళ్ళీ తెలంగాణ ఉద్యమం లో దోబూచులాట మొదలైంది ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తెలంగాణ ఉద్యమకారులందరూ ఏకమై 2010 అక్టోబర్ 9న అమరుడు గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) ఏర్పడింది పార్లమెంట్లో తెలంగాణ బిల్లులు ప్రవేశపెట్టాలని డిమాండును టీపీఎఫ్ పని చేసింది తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్ధించాలని లక్ష్యంతో తన కార్యకర్తలను రూపొందించుకుంది అమరులు గద్దర్ ఆకుల భూమయ్య మద్దిలేటి నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిపిఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించింది 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా కొత్త రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కులు అమలు కోసం అనేక ఉద్యమాలు నిర్వహించింది కేసీఆర్ అమలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజిలేకుండా సంస్థ పోరాడింది ఈ క్రమంలో కెసిఆర్ ప్రభుత్వం 2018 నుంచి నిర్బంధాన్ని అమలు చేసి టీపీఎఫ్ నాయకులను కార్యకర్తలు అరెస్టు చేసి జైలు పాలు చేసింది అయినా కూడా సంస్థ తిరిగి తన బలాన్ని కూడగట్టుకుని ప్రజల్లో పనిచేస్తూనే ఉంది ఈ క్రమంలో రాష్ట్ర నాలుగో మహాసభలు జరుపుకోవడానికి సంసిద్ధమయింది. అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు కార్మికులు రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని డిసెంబర్ 28 29 తేదీలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని కిరణ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి. తెలంగాణ అసంకటిత కార్మిక సమాఖ్యల రాష్ట్ర కార్యదర్శి ఐదు బాపు. తుడుం దెబ్బ జిల్లా నాయకుడు గడ్డం లచ్చన్న. గొట్టం ఎల్లన్న. ఆదివాసి మహిళా నాయకురాలు గడ్డం సమ్మక్క. స్వప్న. తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించాలి

### ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ను సత్కరించిన కేటీఆర్



ఏటూరునాగారం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య:ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగేలా అధిక మెజారిటీతో (3,230) గెలిచి రాష్ట్రంలోనే చరిత్ర సృష్టించడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ లోని తన నివాసంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా భారీ మెజారిటీతో గెలిచి చరిత్ర సృష్టించారన్నారు. ఎలాంటి సహకారాలైనా అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు,రంజిత్ రెడ్డి,తాటికొండ రాజయ్య పాల్గొన్నారు.

## మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 20 మేజర్ న్యూస్: వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై 22 నా సోమవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో మోరంచపల్లిలో నిర్వహించనున్న మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ మాక్ డ్రిల్లో వరదల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలు, పారిశ్రామిక ప్రమాదాల సమయంలో సహాయక చర్యలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందించే విధానాలపై ప్రాయోగాత్మకంగా అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్,అగ్నిమాపక, ఆరోగ్య , మునిసిపల్, పరిశ్రమల శాఖతో పాటు ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొనాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ మాక్ డ్రిల్ ద్వారా అవగహన కల్పించనున్న ట్లు ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తులు లేదా పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణనష్టం, ఆస్తినష్టం తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి మాక్ డ్రిల్ ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు.

# రోడ్డు భద్రత.. సామాజిక బాధ్యత

**రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి**

**రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్.**

**జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2026 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 20 (మేజర్ న్యూస్): రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఓ ఎస్ డి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించే వారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని




తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నేషనల్ హైవే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులతో మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించుటకు, ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ ఇతర పోటీలు నిర్వహించుటకు, నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రవాణా శాఖా అధికారి శ్రీనివాస్, డిఈఓ సిద్దార్థ రెడ్డి, నేషనల్ హైవే డిఈ కుమార స్వామి, పీఆర్ ఈఈ అజయ్ కుమార్, ఆర్ అండ్ బీ ఈఈ శ్యామ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలి




## కొత్తకొండ జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

భీమదేవరపల్లి, డిసెంబర్ 20(మేజర్ న్యూస్ సూర్య):ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. 2026 జనవరిలో నిర్వహించనున్న జాతర ఏర్పాట్లపై శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆమె అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, రహదారులు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిఎంహెచ్వో అప్పయ్య, ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఆలయ కార్యనిర్వహణాధికారి పి.కిషన్ రావు, ఎంఈఓ సునీతా రాణి, ఎంపీఓ నాగరాజు, ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, రాజు, దివ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటక బ్రోచర్ ఆవిష్కరించిన కొండా సురేఖ

## వీకెండ్ డెస్టినేషన్ గా వరంగల్

## పర్యాటక ప్రదేశాల సమాచారంపై పోటీలు

హనుమకొండ, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: పర్యాటక శాఖ 100 ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్ గా చెయ్యడానికి ఔత్సాహికుల నుండి పర్యాటక ప్రాంతాలను పర్యాటక శాఖ వెబ్సైట్ లో అప్లోడ్ చెయ్యడానికి ఈ పోటీని నిర్వహిస్తున్నది.ఇందులో భాగంగా రూపొందించిన పోస్టర్ ను మంత్రి కొండా సురేఖ శనివారం విడుదల చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సమావేశం లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, కలెక్టర్ స్నేహా శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పై, జిల్లా పర్యాటక శాఖ అధికారి యం శివాజీ, ఇతర అధికారులు పోస్టర్ ను విడుదల చేశారు.

### వీకెండ్ డెస్టినేషన్ గా వరంగల్ ..

రాజధాని హైదరాబాద్ నుంచి రెండు, మూడు గంటల ప్రయాణంలోనే చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక వైభవం, అభయారణ్యాలను ఆస్వాదించాలంటే ఉమ్మడి వరంగల్ ను సందర్శించాల్సిందే. కాకతీయుల చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిచిన, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం, ఘనపురం కోటగుళ్లు, లక్నవరం సరస్సు , పాకాల సరస్సు,భోగత జలపాతం, మేడారం జాతర, ఏటూరునాగరం, తాడ్వాయి అభయారణ్యాలు, పాండవుల గుహలు దేశ, విదేశీ పర్యాటకులు ఇష్ట పడే ప్రాంతాలు చాలా ఉన్నాయి. సాహస క్రీడల ప్రాంతాలు, చరిత్రక లోకల్ ఫుడ్ వరంగల్ కు ప్రత్యేకంగా గుర్తింపు ఉంది.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాల పరిచయంలో భాగంగా 100 ప్రదేశాలను 'వీకెండ్ డెస్టినేషన్లు'గా మార్చేందుకు పర్యాటక అభివృద్ధి సంస్థ సరికొత్త ప్రయత్నాన్ని ప్రారంభించింది. ఇప్పటికి అంతగా వెలుగులోకి రానివి ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు హైదరాబాద్ తో పాటు జిల్లాల నుండి పర్యాటకుల్ని పెంచాలన్నది ప్రధాన లక్ష్యం.

### వీకెండ్ ట్రిప్ ప్లాన్స్...

వీకెండ్ ట్రిప్ లపై ఆసక్తి ఉన్నవారు హైదరాబాద్లోనే సుమారు 10 లక్షల మంది ఉంటారని పర్యాటక సంస్థ అంచనా వేసింది. ప్రధానంగా ఐటీ ఉద్యోగులతోపాటు వర్సిటీల్లో విద్యార్థులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు



తమ స్నేహితులు, కుటుంబాలతో ప్రయాణాలకు ఆసక్తి చూపిస్తున్నారని గుర్తించింది. ఈ 'హైపర్ లోకల్ టూరిస్టు'లను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి 50–200 కి.మీ. దూరంలో 100 వారాంతపు పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని క్రౌడ్ సోర్సింగ్ ద్వారా సేకరిస్తోంది. ప్రధానంగా శని, ఆదివారాలు.. లేదా ఇతర సెలవు రోజుల్లో ఒకట్రెండు రోజులు సరదాగా వెళ్లివచ్చే ప్రదేశాలను ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ, సమీపంలోని వసతి సదుపాయాలు.. అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్, స్థానిక వంటకాలు వంటి పూర్తి సమాచారాన్ని పర్యాటక సంస్థ అధికారులు సేకరిస్తున్నారు.

### 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' పోటీలకు ఆహ్వానం..

రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించే విధంగా '100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు టూరిజం డెవల ప్మెంట్ కార్పొరేషన్ ఎండీ వల్లూరు క్రాంతి వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా 3 ఫొటోలు, 60 సెకెన్ల వీడియో, వంద పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జనవరి 5లోగా ఎంట్రీలను పంపాలని సూచించారు. అందులో హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ, వసతి తది తర వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు ఇస్తామన్నారు. పది మందికి కన్సొలేషన్ బహుమతులు అంద జేస్తామన్నారు. సంక్రాంతి రోజున కైట్ ఫెస్టివల్లో బహుమతులను ప్రదానం చేస్తారు.

# ప్రమాదాలను తగ్గించి మరణాల శాతం నియంత్రించాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో రవాణా శాఖ

## మంత్రి పొన్నం ప్రభాకర్

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 20 మేజర్ న్యూస్ రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి, మరణాల శాతాన్ని నియంత్రించడమే లక్ష్యంగా జనవరి మాసంలో నిర్వహించనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన కార్యాచరణపై శనివారం డా బిఆర్ అంబేడ్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ కే.రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, శాంతి భద్రతల ఏడిజి మహేష్ భగవత్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో 25,934 రోడ్డు ప్రమాదాలు జరిగి 7,949 మంది మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలు రోడ్డు నిబంధనల ఉల్లంఘన, రాష్ డ్రైవింగ్, డ్రైవర్ల నిర్లక్ష్యమేనని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు రోడ్డు నిబంధనల అమలులో కఠినంగా వ్యవహరించడంతో పాటు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, ఆర్ అండ్ బి అధికారి కన్వీనర్గా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాలను ఈ నెలాఖరులోపు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కమిటీలలో రవాణా, ఆర్టీసీ, పోలీస్, విద్యా శాఖలతో పాటు ఇతర విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రతి జిల్లాలో రోడ్







సేఫ్టీ ఫోర్స్ వాలంటీర్ బృందాలను ఏర్పాటు చేసి గ్రామాలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ వాలంటీర్లను జనవరి 26న ప్రశంసాపత్రాలతో సత్కరిస్తామని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించేందుకు చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు. చీఫ్ సెక్రటరీ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ₹ రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు విస్తృత అవగాహన అవసరమని, ఓవర్లోడింగ్పై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రవాణా శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, జిల్లా కలెక్టర్లు, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఎంజేపీ సెక్రటరీ సైదులు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద సమయంలో అత్యవసర సేవలకు ప్రతి ఆసుపత్రిలో ట్రామా కేంద్రం ఏర్పాటుతో పాటు వైద్యుల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహణపై అన్ని శాఖలతో కార్యచరణ ప్రణాళికలు తయారు చేస్తామని తెలిపారు. ఆర్టీసీ, పాఠశాలల బస్సులు ఫిట్ నెస్ తనిఖీ చేయాలని ఆర్టిఓకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్టిఓ సంధాని, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్, ఆర్ అండ్ బి, పీఆర్, జాతీయ రహదారుల ఇంజినీరింగ్, అన్ని వసతి గృహాల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## జనవరి లో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని

# విజయవంతం చేయాలి

### ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్

### వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ లో

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు లో తీసుకోవాల్సిన కార్యాచరణ పై సచివాలయంలో సిఎస్ కే.రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.గత సంవత్సరం తెలంగాణ లో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా ,7949 మరణాలు జరిగాయని ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి రాష్ డ్రైవింగ్ , డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే జరిగినట్లు గుర్తించామని ప్రమాదాలను నివారించడానికి రోడ్డు నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ రోడ్డు నిబంధనలపై ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పై అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రోడ్డు సేఫ్టీ పై ప్రతి జిల్లాలో ఏర్పడిన రోడ్ సేఫ్టీ కమిటీ లు ఈ నెలాఖరులోపు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. దీనిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఆర్ అండ్ బి అధికారి కన్వీనర్ గా ఉంటారని ఇందులో రవాణా శాఖ , ఆర్టీసీ , విద్యా శాఖ అధికారులు , పోలీస్ , ట్రాఫిక్ , ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో రోడ్ భద్రతా ఫోర్స్ వాలంటీర్ బృందాలను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో , పాఠశాలల్లో అధికారులతో కలిసి ఈ టీం అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ బృందాలకు జనవరి 26 న ప్రశంస పత్రాలతో సత్కరించాలన్నారు. 2026 జనవరి లో జరిగే రోడ్డు భద్రతా మాసోత్సవాలు హెల్మెట్ బైక్ ర్యాలీలు , వాక్ థన్ పరుగులు , రంగోలి ముగ్గుల పోటీలు , రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు , ఆరోగ్య శిబిరాలు , రక్తదాన శిబిరాలు ,మోటార్ సైకిల్ చిన్న హెల్మెట్ స్టిక్కర్ అతికించడం ద్వారా అవగాహన కల్పించడం , కారు విండ్ స్క్రీన్ను చిన్న సీట్ బెల్టు అతికించడం ద్వారా అవగాహన కల్పించడం ,అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు – సమావేశాలు, వ్యాస రచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, వక్తృత్వ పోటీలు,ఆడియో విజువల్ మార్గాల ద్వారా అవగాహన ,స్థానిక రేడియో మరియు సిటి కేబుల్స్లో రోడ్డు భద్రత చర్చలు ,సినిమా థియేటర్లలో అవగాహన స్లైడ్లు మరియు వీడియోలు ,హోర్డింగ్ల ద్వారా అవగాహన ,కళాకారుల బృందాల చేత అవగాహన ఆర్టీసీ బస్సు కండక్టర్ల ద్వారా కరపత్రాల పంపిణీ, బస్టాండ్లలో హోర్డింగ్లు, డిస్ప్లేలు మరియు అనౌన్సర్ల ద్వారా అవగాహన ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. అధిక, ప్రమాదకర కారిడార్లు ,బ్లాక్ స్పాట్ లని గుర్తించి వాటిని తొలగించాలి.అవసరమైన చోట ప్రధానంగా రోడ్డు కూడళ్లలో సంకేతాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల ఆస్తి ప్రాణ నష్టాలను కాపాడే బాధ్యత మన అందరి పై ఉందని జిల్లా కలెక్టర్ లు రోడ్ సేఫ్టీ కమిటీ లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రవాణా శాఖ ఏర్పాటు చేసే కార్యాచరణలో పాల్గొనాలని ఆదేశించారు. వీసీ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ఆర్టీసీ, రవాణా, ఆర్ అండ్ బి, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏడాది నిర్లక్ష్యం రోడ్డుకోసం రోడ్డెక్కిన రేపాక ప్రజలు



**కంకర రోడ్డు కష్టాలతో నరకప్రాయంగా మారిన ప్రయాణం**

**నాణ్యమైన తారు రోడ్డు కావాలంటూ ప్రధాన రహదారిపై ధర్నా**





రేగొండ, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): ఏడాదిగా అధికారుల నిర్లక్ష్యం, పాలకుల ఉదాసీనతపై రేపాక గ్రామ ప్రజలు రోడ్డు కోసం రోడ్డెక్కి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలంటూ శనివారం చిట్యాల రేగొండ ప్రధాన రహదారిపై గ్రామస్తులు మహా ధర్నా చేపట్టారు. రేపాక గ్రామం నుంచి రైతువేదిక వరకు రోడ్డు వేస్తామని చెప్పి, కేవలం కంకర పోసి వదిలేశారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కంకర రోడ్డుపై ప్రయాణం ప్రాణసంకటంగా మారిందని, వాహనాలు అదుపుతప్పి పలువురు గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. వాహనాలు వెళ్లేటప్పుడు లేస్తున్న దుమ్ము, ధూళితో ఇళ్లలో ఉండలేకపోతున్నామని, చిన్నారులు, వృద్ధులు శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారని గ్రామస్తులు వాపోయారు. గ్రామ ప్రజలు దాదాపు అరగంటకు పైగా రోడ్డుపై బైఠాయించడంతో ప్రధాన రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. గ్రామస్తులు మాట్లాడుతూ.. తమకు సీసీ రోడ్డు అవసరం లేదని, నాణ్యమైన తారు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి పనులు ప్రారంభించకపోతే రెండు రోజుల్లో రేగొండ మండల కేంద్రంలో భారీ స్థాయిలో నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని తమ ఆవేదనను గట్టిగా వినిపించారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని రేపాక గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఎంపీడీఓ ను సన్మానించిన గ్రామ కార్యదర్శులు



మహాదేవపూర్.డిసెంబర్ 20,మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్రనాథ్ ను గ్రామ పంచాయతీ కార్యదర్శులు శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు.మండలంలో రెండో విడత సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసినందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది ఉపాధి సిబ్బంది మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ను అభినందనలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ సర్పంచ్ రిజర్వేషన్లు ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ఎంపీడీవో రవీంద్రనాథ్ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి పంచాయతీ కార్యదర్శి సిబ్బందిని అప్రమత్తం చేసి ఎన్నికలు సజావుగా జరగడానికి తమకు పలు సూచనలు చేశారని, ఎన్నికల నిర్వహణకు వచ్చే పోలింగ్ సిబ్బందికి, అధికారులకు ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యాలు కలగకూడదని తమకు సూచించారని ఆయన తెలిపారు. అనంతరం ఎంపీడీవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ సమిష్టిగా అందరి సహకారాలతో గ్రామ గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతం చేశామని ఇదే స్ఫూర్తితో రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల ను సైతం విజయవంతం చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ రవీందర్, పంచాయతీ కార్యదర్శులు నవాజుద్దీన్, కుమారస్వామి, రమేష్, సురేష్, మహేష్, గాయత్రి, కల్పన, స్వాతి, ఇందిర, కార్యాలయ సిబ్బంది అరుణ్, శ్రీకాంత్, శ్రీహరి, కార్యాలయ సబార్డినేట్లు రాజయ్య, రమేష్ పాల్గొన్నారు.

# సర్పంచ్ దంపతులకు అయ్యప్ప భక్తుల సన్మానం

చిట్యాల, డిసెంబర్ 20 మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచ్ కి సన్మానం చేశారు. మండల కేంద్రంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య దంపతులను శనివారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ గురు స్వామి గుండ సదానందం ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తాటిపల్లి శ్రీనివాస్, చిలుకల తిరుపతి, గుండ మణికుమార్, ఉమేష్ పాల్గొనారు.





# నైన్ పాక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

చిట్యాల, డిసెంబర్ 20 మేజర్ న్యూస్: మండలంలోని నైన్ పాకలో ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ మొబిలైజర్ ఆఫీసర్ రమేష్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విజయపాల్ రెడ్డి హాజరై విద్యార్థులచే తయారు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు పోషక విలువలు ఉన్న ఆహారము తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి అసిస్టెంట్ సెక్రటరీ చల్ల కిషన్ రెడ్డి, ఉపాధ్యాయులు సుధాకర్, ప్రణీత, ప్రవీణ్ కు మార్, రాజయ్య, రఘు, ప్రసాద్, కోటేశ్వరరావు, లోక శ్రీనివాస్, విజయవర్ధన్ రెడ్డి, ఓదెలు, తిరుపతి విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష




చిట్యాల, డిసెంబర్ 20 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, మండల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు రామ్ నారాయణ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాల విద్యార్థులకు గణిత శాస్త్ర టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. శనివారం ఉన్నత పాఠశాల ఆవరణలో, శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకల సందర్భంగా మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానంలో సంజన, ద్వితీయ స్థానంలో తేజ కుమార్, తృతీయ స్థానంలో సౌమిత్ లు రాణించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజిత్, లక్ష్మీపతి, కోటేష్, మమత, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# జనవరి లో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని విజయవంతం చేయాలి



**ప్రతి జిల్లాల్లో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేయాలి**

**నెలాఖరులోపు జిల్లా కలెక్టర్ ల ఆధ్వర్యంలో ప్రతి జిల్లాల్లో రోడ్ సేఫ్టీ కమిటీల సమావేశం నిర్వహించాలి**

**రోడ్డు భద్రతా నిబంధనలపై విద్యార్థులకు ,డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హనుమకొండ సూర్య జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు లో తీసుకోవాల్సిన కార్యాచరణ పై హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్రంలో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా, 7949 మరణాలు జరిగాయని, ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి రాష్ డ్రైవింగ్ , డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే జరిగినట్లు గుర్తించామని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడానికి రోడ్డు నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ రోడ్డు నిబంధనలపై ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. రోడ్డు సేఫ్టీ పై ప్రతి జిల్లాలో ఏర్పడిన రోడ్ సేఫ్టీ కమిటీ లు ఈ నెలాఖరులోపు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. దీనిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఆర్ అండ్ బి అధికారి కన్వీనర్ గా ఉంటారని, ఇందులో రవాణా శాఖ , ఆర్టీసీ , విద్యా శాఖ అధికారులు , పోలీస్ , ట్రాఫిక్ , ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో రోడ్ భద్రతా ఫోర్స్ వాలంటీర్ బృందాలను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో ,పాఠశాలల్లో అధికారులతో కలిసి ఈ టీం అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలల్లో రోడ్డు నిబంధనలపై పిల్లలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ సహకారంతో విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్నెస్ పై పాఠ్యాంశాలు చేర్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి ,డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జాతీయ రహదారుల పైనే అధికంగా అవుతుండడంతో రాత్రి వేళ వాహనాల పార్కింగ్ , వాహనాల బ్రేక్ డౌన్ సమయంలో రేడియం రిఫ్లెక్టర్లు ఉండేలా చూసుకోవాలని , వాహనదారుల్లో క్రమశిక్షణ పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారుల్లో ప్రధాన నగరాల్లో ఎన్ఫోర్స్మెంట్ చేసి నిబంధాలను ఉల్లగించే వారికి చలానా లు , వాహనదారులు హెల్మెట్ లు ధరించేలా చేయడం ,సీటు బెల్ట్ పెట్టుకునే విధంగా చేయడం , ట్రిపుల్ రైడింగ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవడం చేయడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చని పేర్కొన్నారు . రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు గోల్డెన్ అవర్ లో చికిత్స అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాష్లెస్ ట్రీట్మెంట్ సమర్థవంతంగా అమలు చేస్తుందని, దీని ద్వారా బాధితుడికి ఏడు రోజుల్లో లక్షా 50 వేల వరకు ఉచితంగా అందజేయబడుతుందన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించిన వాహనదారులను ప్రోత్సహించడానికి రహవీర్ గుడ్ సమర్థన్ స్కీమ్ ద్వారా 25 వేల క్యాష్ అవార్డు తో అందించే పథకం రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపారు. 2026 జనవరి లో జరిగే రోడ్డు భద్రతా మాసోత్సవాలు హెల్మెట్ బైక్ ర్యాలీలు , వాక్ థన్ పరుగులు , రంగోలి ముగ్గుల పోటీలు , రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు , ఆరోగ్య శిబిరాలు , రక్తదాన శిబిరాలు ,మోటార్ సైకిల్, చిన్న హెల్మెట్ స్టిక్కర్ అతికించడం ద్వారా అవగాహన కల్పించడం , కారు విండ్ స్క్రీన్కు చిన్న సీట్ బెల్ట్ను అతికించడం ద్వారా అవగాహన కల్పించడం ,అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు, వ్యాస రచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, వక్తృత్వ పోటీలు, రోడ్లపై ఎన్ సీసీ బృందాల ద్వారా అవగాహన ,ఆడియో విజువల్ మార్గాల ద్వారా అవగాహన ,స్థానిక రేడియో, సిటి కేబుల్లో రోడ్డు భద్రతపై చర్చలు ,సినిమా థియేటర్లలో అవగాహన స్లైడ్లు, వీడియోలు ,హోర్డింగ్ల ద్వారా అవగాహన ,కళాకారుల బృందాల చేత అవగాహన ఆర్టీసీ బస్సు కండక్టర్ల ద్వారా కరపత్రాల పంపిణీ, బస్టాండ్లలో హోర్డింగ్లు, డిస్ప్లేలు, అనౌన్సర్ల ద్వారా అవగాహన ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. అధిక,ప్రమాదకర కారిడార్లు ,బ్లాక్ స్పాట్ లని గుర్తించి వాటిని తొలగించాలన్నారు. అవసరమైన చోట ప్రధానంగా రోడ్డు కూడళ్లలో సంకేతాలను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, ఐఏఎస్ లు , ఐపీఎస్ లు , ఆర్టీఏ మెంబర్లు , నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు అవగాహన కార్యక్రమంలో పాల్గొనేలా రవాణా శాఖ ,పోలీస్ ,ఆర్టీసీ , ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సమావేశంలో చీఫ్ సెక్రెటరీ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కింది స్థాయి నుండి రాజధాని వరకు విస్తృత అవగాహన ద్వారానే మరణాల రేటు తగ్గించవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఓవర్ లోడ్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని, ఇటీవల ప్రమాదాలకు ప్రధాన కారణం ఓవర్ లోడ్ వల్లే అని సూచించారు. ప్రజల ఆస్తి ప్రాణ నష్టాలను కాపాడే బాధ్యత మన అందరి పై ఉందని, జిల్లా కలెక్టర్ లు రోడ్ సేఫ్టీ కమిటీ లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రవాణా శాఖ ఏర్పాటు చేసే కార్యాచరణలో పాల్గొనాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జిల్లా కలెక్టర్ లు , అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఎంజేపి సెక్రటరీ సైదులు ,నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు ,వివిధ సంక్షేమ శాఖ అధికారులు ,రవాణా శాఖ అధికారులు , పోలీస్ ,ట్రాఫిక్ , ఆర్ అండ్ బి, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా పీడీ భరద్వాజ్, అధికారి లింగయ్య, ఆర్ అండ్ బీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. చింతగట్టు ఓఆర్ఆర్ కింద వరద నీటితో ఏర్పడుతున్న ఇబ్బందులు, హసన్పర్తి పెద్ద చెరువు మూలమలుపు రహదారి, రోడ్డు భద్రత మాసోత్సవాలు, తదితరాంశాలపై అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్ చర్చించారు.

## 22న చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో ప్రకృతి విపత్తులపై మాక్ డ్రిల్



**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**మాక్ డ్రిల్ జరిగే ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు**

వరంగల్, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 22వ తేదీన చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో ప్రకృతి విపత్తులపై మాక్ డ్రిల్ (ఎక్సైజ్) నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు.శనివారం జిల్లా కలెక్టరేట్లో ఎస్డిఆర్ఎఫ్, అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి మాక్ డ్రిల్ను సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు చేపట్టాల్సిన రెస్క్యూ చర్యలు, బాధితుల తరలింపు, పునరావాస కేంద్రాల ఏర్పాట్లు, వైద్య సహాయం అందించే విధానంపై అవగాహన కల్పించడమే ఈ మాక్ డ్రిల్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ నెల 22న నిర్వహించే మాక్ ఎక్సైజ్లో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాలు, పునరావాస కేంద్రాల్లో ప్రజలకు కల్పించాల్సిన వసతులు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులకు బాధ్యతలు కేటాయించారు. చిన్నవడ్డేపల్లి ప్రాంత ప్రజలకు మాక్ డ్రిల్ నిర్వహణపై ముందస్తుగా సమాచారం ఇవ్వాలని, మాక్ డ్రిల్ జరిగే ప్రాంతాలకు సంబంధించిన రూట్ మ్యాప్ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పునరావాస కేంద్రాల్లో భోజనం, తాగునీరు, వైద్య సహాయం, ఇతర మౌలిక వసతులు కల్పించేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. మాక్ డ్రిల్ సందర్భంగా చిన్నవడ్డేపల్లి ప్రాంత ప్రజలకు ప్రకృతి విపత్తులపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ నెల 22వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మాక్ డ్రిల్ జరిగే ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని, ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 23 న మీ డబ్బు..మీ హక్కు ప్రత్యేక శిబిరం

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలు క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తులను తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ' మీ డబ్బు – మీ హక్కు ' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23 న జనగామ కలెక్టరేట్ లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, భీమా పాలసీలు తదితర ఆర్థిక ఆస్తులు యజమానులకు చేరేలా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలన్న ఉద్దేశ్యంతో ఆర్బీఐ, ఐఆర్డిఎఐ, పిఎఫ్ఆర్డిఏ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా కంపెనీలు ఉమ్మడిగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నాయన్నారు. శిబిరంలో ఆస్తుల క్లెయిమ్ ల విధానం పై మార్గ నిర్దేశం చేస్తారన్నారు. బ్యాంకుల్లో పదేళ్లకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఉన్న పౌరులు ఉద్గం వెబ్ సైట్ ద్వారా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఐనవోలు జాతరలో భక్తుల సౌకర్యార్థం పటిష్ట ఏర్పాట్లు



**జాతరను ప్రశాంతంగా, విజయవంతం చేసేందుకు**

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



హనుమకొండ, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు,శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో ఈ నెల 13వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఐనవోలు జాతర ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,ఆలయ కమిటీ ప్రతినిధులతో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, ఆర్ అండ్ బీ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, కుడా, మున్సిపల్, మిషన్ భగీరథ, సంబంధిత శాఖ ల ఆధ్వర్యంలో వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, భద్రత వంటి జాతరలో ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు లు సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఐనవోలు జాతర నేపథ్యంలో ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించాలన్నారు. బస్టాండ్ ఏర్పాటు చేసే చోట భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల కోసం తాగునీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతరలో పారిశుధ్య నిర్వహణ ఎంతో ముఖ్యమని పంచాయతీ అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే పక్కన ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించిన సిబ్బందిని పారిశుద్ధ్య నిర్వహణకు కేటాయించాలని సూచించారు. జాతరలో ఇరవై నాలుగు గంటలు విద్యుత్ అంతరాయం లేకుండా ఏ చిన్న సమస్య లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చూసుకోవాలన్నారు. జాతరకు చిన్నపిల్లల కొరకు అంగన్వాడీ కేంద్రాలలో అందించే బాలామృతం పౌష్టికాహారాన్ని ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల ఆరోగ్య సంరక్షణ కు జాతర ప్రాంగణంలో వైద్య సదుపాయాలు కల్పించాలని తెలిపారు. జాతర లో 108 వాహనాలు అందుబాటులో ఉంచాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రజలు అవగాహన కల్పించేలా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జాతరలో మహిళా సంఘాలకు స్టాల్స్ ఏర్పాటు చేయించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, అందులో మహిళలకు ప్రత్యేకంగా టాయిలెట్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు కూడా స్వచ్ఛందంగా వైద్య సేవలు అందించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు తగినన్ని ఏర్పాటు చేయాలన్నారు. అదనంగా బస్సుల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఐనవోలు జాతర నుండి భక్తులు కొమురవెల్లి, మేడారం కు వెళ్లే అవకాశాలు ఉంటుందని, అందుకు తగినవిధంగా బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా సరైన పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు తగిన ముందస్తు జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. జాతరలో అనుమానితులు, దొంగతనాలు జరగకుండా పోలీసుల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు జాతరకు వస్తారని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతర ఏర్పాట్లలో సంబంధిత శాఖల పనితీరును బట్టి ప్రోత్సహకాలతో ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మహిళలు జాతరలో పాల్గొంటారని, వారి భద్రత నిమిత్తం మహిళా పోలీసు సిబ్బందిని పోలీస్ శాఖ కేటాయించాలన్నారు. జాతర సమీపిస్తున్న దృష్ట్యా రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఇబ్బంది లేకుండా సైడ్ బర్మ్ లతో నింపాలన్నారు. ఆర్ అండ్ బీ, పోలీస్ శాఖలు సమన్వయంతో జాతరలో బ్యారీకేడ్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శాశ్వత టాయిలెట్స్ నిర్మాణ పనులను పూర్తిచేయాలని అన్నారు. జాతర ప్రాంగణంలో అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జాతర విశిష్టతను తెలియజేస్తూ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించాలన్నారు. 24 గంటల పాటు విధుల్లో ఉండే పారిశుద్ధ్య నిర్వహణ సిబ్బందికి వారి ఆరోగ్య దృష్ట్యా మాస్కులు, భోజనం, తాగునీరు, తదితర సౌకర్యాలతో పాటు అవసరమైన వారికి వైద్య సదుపాయం కల్పించాలని అన్నారు. నిత్యాన్నదాన కార్యక్రమంలో భక్తులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతర విధులను నిర్వర్తించేందుకు ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జాతర విధుల్లో ఉన్న వారిని మానిటరింగ్ చేసే అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతరలో ఏ చిన్న సంఘటన జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఐనవోలు జాతరను ప్రశాంతంగా నిర్వహించే విధంగా వివిధ శాఖలు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. జాతర ఏర్పాట్లు బాగుండాలని అన్నారు. సమ్మక్క జాతర ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందబోతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అక్కడ అభివృద్ధి పనుల ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని జోగులాంబ, కొండగట్టు, కీసర, ఇతర చారిత్రక దేవాలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు తగిన ప్రతిపాదనలు తయారు చేస్తుందన్నారు. ఐనవోలు జాతర ఏర్పాట్లను చాలెంజ్ గా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు మాట్లాడుతూ౹ ఐనవోలు జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. జాతరకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదేవిధంగా రోడ్ల పక్కన వ్యవసాయ బావులు ఉన్నందున ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఆర్ అండ్ బి, పోలీసు అధికారులు సమన్వయంతో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రతి శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర బందోబస్త్ లో పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ౹ జాతరలో మెరుగైన సౌకర్యాలను వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వివిధ శాఖలు ఏర్పాట్లు పూర్తిచేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా పర్యాటక శాఖకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి సురేఖ, ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు లను శాలువాలతో సత్కరించారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు కలెక్టరేట్ వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. సమావేశంలో డీసీపీ అంకిత్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, కార్యనిర్వాహణాధికారి సుధాకర్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**మంత్రి తో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20,మేజర్ న్యూస్ (సూర్య): రోడ్డు ప్రమాదాలు నివారణ అందరి బాధ్యతని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సిఎస్ రామ కృష్ణ ,స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సమావేశంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,లా అండ్ ఆర్డర్ డీజీ మహేష్ భగవత్ , ఎంజేపి సెక్రటరీ సైదులు , జిల్లా కలెక్టర్ లు జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ,జేటీసి లు , డీటీసీ లు,నేషనల్ రోడ్స్ అథారిటీ అధికారులు ,ఇతర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అన్ని విభాగాల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. జనవరి లో జరిగే రోడ్ సేఫ్టీ మాసంలో చేయాల్సిన





కార్యక్రమాలు పై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి రోడ్ సేఫ్టీ మాసంలో విద్యార్థులను , ఉద్యోగులను, వివిధ సంస్థలను భాగస్వామ్యం చేసేలా వారికి అవగాహన సదస్సు లు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఏర్పాటు చేసుకోవాలని, పక్కాగా ట్రాఫిక్ రూల్స్ పాటించే విధంగా ప్రతి ఒక్కరి బాధ్యత తెలియపరిచే విధంగా క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతుందని ఆ కార్యాచరణ ప్రకారం ప్రతి ఒక్కరూ అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్లపై పశువులు ఇతర జంతువులు రహదారులు దాటుతున్న క్రమంలో ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ విడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ భూక్య రవి రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్,డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా విద్యాధికారి రాజేశ్వర్ రావు,ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, ఆర్.అండ్.బి ఈ ఈ భీమ్లా , జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నాం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: రోడ్డు ప్రమాదాల నివారణ కు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు .శనివారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సిఎస్ రామ కృష్ణరావు ,స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనవరి లో జరిగే రోడ్ సేఫ్టీ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు పై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి రోడ్ సేఫ్టీ మాసంలో విద్యార్థులను , ఉద్యోగులను, వివిధ సంస్థలను భాగస్వామ్యం చేసేలా వారికి అవగాహన సదస్సు లు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పక్కాగా ట్రాఫిక్ రూల్స్ పాటించే విధంగా ప్రతి ఒక్కరి బాధ్యత తెలియపరిచే విధంగా క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద వీడియో సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేశామని, ప్రధాన రహదారులకు ఇరువైవుల వీధి వ్యాపారులను తొలగించామని, రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవో సుమ ,ఆర్ అండ్ బి ఇ ఇ రాజేందర్, జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శోభన్ బాబు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పలత, డీఈవో రంగయ్య నాయుడు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానం

**నూతన ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మానం**

**కల్లుగీత కార్మికులు ఐక్యంగా ఉండాలి**

**టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్**

**సంఘం సీనియర్ నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్**



కన్నాయిగూడెం, డిసెంబర్ 20(మేజర్ న్యూస్ సూర్య): కల్లుగీత కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్,జిల్లా అధ్యక్షులు గుండె బోయిన రవి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ గీత కార్మికులకు పిలుపునిచ్చారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సంఘం ఆఫీసులో సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ అధ్యక్షతన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లను ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా నరసయ్య గౌడ్, రవి గౌడ్,శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నూతన ప్రజాప్రతినిధులు కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఉద్యమాలకు బాసటగా నిలవాలని అన్నారు. జిల్లాలో ఒక సర్పంచ్, ఐదు ఉపసర్పంచ్ లు, 8 వార్డ్ మెంబర్లు గెలవడం జరిగిందని అన్నారు.. ఇంచర్ల సర్పంచ్ ముస్నేపల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులను సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేయడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను సంఘ ఆధ్వర్యంలో సన్మానం చేయడం ఒక కల్లుగీత కార్మిక సంఘానికి దక్కుతుందని అన్నారు. 68 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా కల్లుగీతకార్మికుల సమస్యల మీద ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం కల్లు గీత కార్మిక సంఘం అని అన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులను ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు తాడూరి సంపత్ కుమార్ గౌడ్.(పేరూరు), పాలకుర్తి మౌనిక గౌడ్ (లక్ష్మి పురం), పాలకుర్తి బాబు గౌడ్ (కాటాపూర్), బండి రాజశేఖర్ గౌడ్ (దుంపిల్లా గూడెం ),వార్డు మెంబెర్స్ అంతటి రాము గౌడ్,బుర్ర సోమయ్య గౌడ్,గుండెబోయిన రజిత గౌడ్,మార్క రాజు గౌడ్,బుర్ర మహేష్ గౌడ్,పొన్నం రాము గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షుడు రంగు సత్య నారాయణ గౌడ్,పులి రమేష్ గౌడ్,కారుపోతుల సత్యం గౌడ్, లోడే శ్రీనివాస్ గౌడ్,రుద్ర బోయిన మల్లేష్ గౌడ్,కాసగానిస్వామి గౌడ్,గునిగంటి శోభన్ గౌడ్, చౌగాని స్వప్న గౌడ్, మాజీ ఎంపీటీసీ పులి నరసయ్య గౌడ్, పులి ప్రకాష్ గౌడ్ తో పాటు 40 మంది పాల్గొన్నారు





# ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దాలి

## జనగామ జిల్లా జిసిడివో గౌసియాబేగం

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య): విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దాలని జనగామ జిల్లా జిసిడివో గౌసియాబేగం అన్నారు.శనివారంస్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల సముదాయాల సమావేశానికి నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జనగాం జిల్లా జిసిడివో గౌసియా బేగం హాజరైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాల సముదాయ సమావేశాల వలన విద్యార్థిని విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో చదవడం ,రాయడం కఠినమైన పదాలు, ఒత్తుల పదాలు అర్థం చేసుకోవడం, ప్రవాహంతో చదవడం, సరళ పదాలు, గుణింతాలు, కఠిన పదాలు, ఒత్తుల పదాల బోధన, ఓరల్ రీడింగ్ ఫ్ల్యూయెన్సీ, రీడింగ్ కాంప్రహెన్షన్, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులను పూర్తిస్థాయిలో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దగలుగుతారని అన్నారు. అనంతరం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్ ను సందర్శించారు. అందులో భాగంగా ఈరోజు ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయుడు మిసరుగండ్ల సంపత్ కు ఆమె అభినందనలు తెలియజేశారు, పాఠశాల పరిధిలోని ప్రీ ప్రైమరీ పాఠశాలను సందర్శించి త్రీ ప్లస్ విద్యార్థినీ విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మధుబాబు, రాజేందర్, రమేష్, రాజు ,రాము, రజియా, ఎమ్మార్సీ సిబ్బంది గిరి, లవన్,వెంకటేశ్వర్లు, శ్రీలత రమేష్,స్వప్న,శిరీష తదితరులు పాల్గొన్నారు.







## గణిత ప్రతిభలో ధర్మారం విద్యార్థిని ప్రతిభ

గీసుగొండ డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య)టి.ఏం.ఎఫ్ ఆధ్వర్యంలో గీసుగొండ మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష జడ్పిహెచ్ఎస్ ధర్మారం పాఠశాలలో జరిగింది.సమావేశంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సాంబయ్య, అధ్యక్షత వహించారు.ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మంజువాణి ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గణితంలో మంచి ప్రతిభ కలిగి ఉంటే భవిష్యత్తులో త్రిబుల్ ఐటీ, ఇంజనీరింగ్,బ్యాంకింగ్ రంగాలలో ఉన్నత స్థాయికి చేరవచ్చని స్ఫూర్తినింపారు.ఈ ప్రతిభ పరీక్షలో మండలంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలు,కేజీబీవీ పాఠశాల నుండి ముగ్గురు చొప్పున విద్యార్థులు పాల్గొన్నారని,మండల స్థాయి టాలెంట్ టెస్టులో జెడ్ పి హెచ్ ఎస్ ధర్మారం పాఠశాల నుండి ఆర్ అనన్య,టి.మోక్షిత విద్యార్థినిలు మొదటి స్థానంలో నిలిచారని,డి.వైష్ణవి జెడ్పిహెచ్ఎస్ గంగదేవి పల్లి విద్యార్థిని ద్వితీయ స్థానం లో నిలిచారన్నారు. గెలుపొందిన విద్యార్థినిలకు టి.ఎం.ఎఫ్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి,ప్రధాన కార్యదర్శి కే కుమారస్వామి జిల్లా కోశాధికారి శ్రీనివాసచారి, గణిత ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# గజ.గజ.గజ. ఇంత చలి ఎప్పుడూ లేదయ్యో

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్: తీవ్రమైన చలితో వెంకటాపురం మండలంలోవణికిపోతున్నాయి. మండలం లో రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. గత పదేళ్ల రికార్డులను బద్దలు కొడుతూ చలి తీవ్రత కొనసాగుతోంది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యాయి. గత 2 రోజులుగా ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల ఈ పరిస్థితి నెలకొందని వాతావరణ శాఖ చెబుతోంది. రాబోయే రెండు రోజుల పాటు చలి ఇలాగే కొనసాగే అవకాశం ఉంది. అతిశీతల గాలులతోపాటు పొగమంచు పెరిగే అవకాశం ఉందంటూ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. దట్టమైన పొగమంచు కారణం గా.. వేకువజామున ప్రయాణాలు చేసేవారు, ముఖ్యంగా జాతీయ రహదారులపై వాహనాల్లో ప్రయాణించేవారు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. ఉదయం





9 గంటల వరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. చలికాలంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే వృద్ధులు, పిల్లలు ఆరోగ్యం విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వీరికి శ్వాసకోశ సంబంధ వ్యాధులు, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల వల్ల గొంతు నొప్పి వచ్చే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే కీళ్ల నొప్పులు ఉన్నవారికి చలి తీవ్రత పెరిగినప్పుడు అవి మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని వారు వెచ్చని దుస్తులు ధరించి, తమ గది ఉష్ణోగ్రతను మరీ చల్లబడకుండా చూసుకోవాలంటున్నారు. ప్రతి రోజు గోరు వెచ్చని నీరు కనీసం 3-4 లీటర్లు తాగాలని సూచిస్తున్నారు. తాజాగా వండిన భోజనం, వెచ్చని సూప్లు తీసుకోవడం చాలా మంచిది. మసాలాలు తగ్గించి, సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు పూజలు

మహాదేవపూర్, డిసెంబర్ 20.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోనీ మందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనాఅక్బర్ ఖాన్ తో పాటు 11 మంది వార్డు సభ్యులు విజయం సాధించిన సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం హసీనాభాను, గడ్డం స్వామి లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధికార





ప్రతినిధి భాస్కర వెంకటరమణ, మేసినేని రవి చందర్, నూతన్ వార్డు సభ్యులు పూసల హరీష్, కాంగ్రెస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వెంకటేశ్వర ఆలయంలో ఉపసర్పంచ్ పూజలు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా ఉపసర్పంచ్ గా నియమితులైన తుంగల శ్రీజా సంతోష్ లు మందర గిరి శ్రీవేంకటేశ్వర స్వామి దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట మండల ప్రచార కమిటి చేర్మెన్ కడార్ల నాగరాజు, తదితరులు వున్నారు.

# జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన బాలకృష్ణకు ఘన సన్మానం



### రామకృష్ణాపూర్( టి ) సర్పంచ్ గునిగంటి రజిని మహేందర్ గౌడ్

టేకుమట్ల డిసెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్( టి) గ్రామానికి చెందిన బొంపల్లి గోవిందం- విమల దంపతుల కుమారుడు బొంపల్లి బాలకృష్ణ ఇటీవల విడుదలైన గ్రూప్ థర్డ్ ఉద్యోగ నియామక పరీక్షల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన సందర్భంగా రామకృష్ణాపూర్( టి) గ్రామ నూతన సర్పంచ్ గునిగంటి రజిని మహేందర్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రామకృష్ణాపూర్ (టి) నుండి గ్రూప్ థర్డ్ లో జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగం సాధించిన బొంపల్లి బాలకృష్ణ మరెన్నో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని సర్పంచ్ గునిగంటి రజనీ మహేందర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్( టి ) నూతన ఉపసర్పంచ్ కొడగాని నవీన్, నూతన వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# మేఘనాథ్ ను పరామర్శించిన డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్

పరకాల, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, పరకాల మాజీ వైస్ చైర్మన్ దేవునూరి మేఘనాథ్ తండ్రి దేవునూరి చిన్న చంద్రయ్య ఇటీవల మృతి చెందగా శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితోపాటు కోడెల రామ్మూర్తి, డాక్టర్ విజయ్ కుమార్, మాజీ భూపాలపల్లి బిజెపి జిల్లా ప్రెసిడెంట్ పాపయ్య, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ యాప్ తో యూరియా

### వ్యవసాయ అధికారి పి.హరిప్రసాద్ బాబు

### ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై అవగాహనా సమావేశం




గీసుగొండ డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): రైతులకు సమయానికి యూరియా అందేలా,విక్రయ కేంద్రాల వద్ద రద్దీని తగ్గించడం కోసం తెలంగాణ ప్రభుత్వం మొబైల్ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేయాలని నిర్ణయించిందని మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ బాబు తెలిపారు.శనివారం గీసుగొండ మండలం కొనాయమాకుల రైతువేదికలో రైతులకు,డీలర్ లకు విస్తరణ అధికారులకు మొబైల్ యాప్ ద్వారా యూరియా ఎలా విక్రయించాలో శిక్షణ ఇచ్చారు.పట్టాదారు పాస్ బుక్ హోల్డర్లు తమ పట్టాదారు పాస్ బుక్ నంబర్తో నేరుగా లాగిన్ అవ్వవచ్చని, పట్టా లేని రైతులు ఆధార్ కార్డు ద్వారా రిజిస్టర్ అవ్వాలని,వీరు ఎరువులు తీసుకునేటప్పుడు ఆధార్ కార్డును తప్పనిసరిగా చూపించాలని, కౌలు రైతులు భూ యజమాని యొక్క పట్టాదారు పాస్ బుక్ నంబర్ను నమోదు చేసి యజమాని మొబైల్ నంబర్కు వచ్చే ఓటీపి ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకున్న తరువాత తమ ఆధార్ నంబర్,పేరు,తండ్రి పేరు నమోదు చేయాలని తమ మొబైల్ నంబర్కు వచ్చే ఓటిపి ని వెరిఫై చేసిన తరువాత యూరియా బ్యాగ్స్ బుకింగ్ చేసుకోవాలన్నారు.సాగు విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు విడతల్లో తీసుకోవాలని 0-1 ఎకరం వరకు మొత్తం బస్తాలను 1 వాయిదాలో తీసుకోవాలని, 1-5 ఎకరాల వరకు ఎరువులను 2 వాయిదాల్లో తీసుకోవాలని,5-20 ఎకరాలవరకు ఎరువులను 3 వాయిదాల్లో తీసుకోవాలని,20 ఎకరాల కంటే ఎక్కువ ఉంటే 4 వాయిదాల్లో తీసుకోవాలని సూచించారు.కాగా,సాగు చేస్తున్న పంట విస్తీర్ణం ఆధారంగా మీకు గరిష్టంగా ఎన్ని బస్తాలు లభిస్తాయో యాప్ స్వయంగా లెక్కిస్తుందని తెలిపారు.ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, జూతదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలని యాప్లో స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటలలోపు సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి ఎరువులు తీసుకోవాలని లేనిపక్షంలో ఆ బుకింగ్ రద్దవుతుందని తెలిపారు.ఈ విధానం ఈ నెల 22 సోమవారం నుండి అందుబాటులోకి రానుందని,కాబట్టి డీలర్స్ అప్రమత్తం గా ఉండి ఎప్పటికప్పుడు వాలంటీర్లు ద్వారా యూరియా బుకింగ్ చేపించి రైతులకు యూరియా అందజేయాలన్నారు.అదేవిధంగా మండలకేంద్రంలో గ్రామ కార్యదర్శులకు, జి.పి.ఓ లకు కూడా యాప్ గురించి వివరించి రైతులకు యూరియా బుకింగ్ లో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్,ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంపీవో శ్రీనివాస్,ఎఈఓలు స్మిత, అఖిల, గీత, ప్రియాంక,డీలర్లు రైతులు పాల్గొన్నారు.

# నేత్రపర్వం లక్ష్మీనరసింహుని కళ్యాణం



జిల్లా కేంద్రంలో ఘనంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దివ్య కళ్యాణ మహోత్సవం

శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువులు నిర్వహించిన వేద పండితులు

కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించిన సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి దంపతులు

భారీగా తరలివచ్చిన భక్తజనం





భూపాలపల్లి. సూర్య ప్రతినిధి డిసెంబర్ 20 మేజర్ న్యూస్: నేత్రపర్వంగా లక్ష్మీనరసింహుని కళ్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య నేత్రపర్వంగా జరిగింది.ధర్మ ప్రచారంలో భాగంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం రాష్ట్రంలోనే మొట్టమొదట శనివారం భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్రకళ్యాణ నిర్వహణకు ఈ దేవస్థానం ఆధ్వర్యంలో పి. నవీన్, సహాయ కార్యనిర్వహనధికారి నోడల్ అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర జిల్లా స్థాయి అధికారులు హాజరై స్వామి వారి దివ్య కళ్యాణాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవానికి సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి, స్వామి వారి ఆశీస్సులను పొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారులు,సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ధర్మ ప్రచారంలో భాగంగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంపై స్థానిక భక్తులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ దేవస్థానం చేపడుతున్న ధార్మిక సేవలను అభినందించారు.భవిష్యత్తులో ఇదే విధంగా మరిన్ని ప్రాంతాల్లో ప్రచార రథం ద్వారా స్వామి వారి కళ్యాణాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకట్ రావు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులతో కలిసి హాజరై, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సనాతన ధర్మపరిరక్షణకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ధర్మ ప్రచారం ద్వారా సమాజంలో నైతిక విలువలు, శాంతి ఐక్యత పెంపొందుతాయని ఎమ్మెల్యే అన్నారు. దివ్య కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, యువత భక్తులు పాల్గొన్నారు.







# విద్యార్థులు వృత్తిలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## ఎంఈఓ గడ్డి శ్రీనివాస్



తాడ్వాయి డిసెంబర్ 20మేజర్ న్యూస్ సూర్య : ప్రస్తుత పోటీ ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యార్థులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోని ముందంజలో ఉండాలని తాడ్వాయి మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ అన్నారు. శనివారం తాడ్వాయి మండలానికి చెందిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు ఏటూరునాగారం సామాజిక వైద్యశాలలో ప్రాక్టికల్ తరగతులు హాజరు అవుతున్నారు. శనివారం ఆయన శిక్షణ తరగతులను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని,చేసే పనిలో సేవభావం కలిగి ఉండాలని,రోగులకు సేవాభావం తో పరిచర్యలు చేస్తూ ప్రాక్టికల్ నాలేడ్జి పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పుష్ప నీలా, నర్సింగ్ ఉపాధ్యాయులు పర్హనా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పద్మ మోహన అవార్డు అందుకున్న శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తిడిసెంబర్ 20(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తను చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన బుల్లితెర పెద్ద పండుగ అవార్డు ప్రదానోత్సవంలో శనివారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేతుల మీదుగా పద్మ మోహన అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సినీ హీరో సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.203 కోట్ల నిధులు మంజూరు

### మంత్రి శ్రీధర్ బాబు


### నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన దామెర కుంట ప్రజలు



కాటారం, డిసెంబర్ 20, మేజర్ సూర్య న్యూస్: మంథని నియోజక వర్గంలోని మంథని-అరేంద మానేరుపై మీదుగా దామెరకుంట వరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఆర్ అండ్ బి శాఖ నుండి రూ.203 కోట్ల నిధులను మంజూరు చేసినట్లుగా రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు శనివారం ఒక ప్రకటనలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని మండలములోని ఆరెంద మీదుగా దామెరకుంట వరకు 1.120 మీటర్ల పొడవు 13 మీటర్ల వెడల్పుతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ నుండి బ్రిడ్జి వరకు అటు సైడు దామేరకుంట రోడ్డు వరకు 9.530 మీటర్ల అప్రోచ్ రోడ్డుకు రూ.203 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్అండ్ బి శాఖ ద్వారా మంజురైనట్లుగా తెలిపారు.మంథని మండల ప్రజలు, ఇతర మండలాల ప్రజలు మానేరు బ్రిడ్జి దాటి ఇతర జిల్లాలకు, మహారాష్ట్రకు, కాలేశ్వరం దేవాలయానికి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ఇతర ప్రదేశాల ప్రజలకు సౌకర్యాలు ఉంటాయన్నారు. మంథని, పెద్దపల్లి జిల్లా వారికి కాలేశ్వరం వెళ్ళడానికి 25 కిలోమీటర్ల వరకు దూరం తగ్గుతుందని తెలిపారు. కాలేశ్వరం టూరిజం డెవలప్మెంట్ కూడా పెరుగుతుందని, మహారాష్ట్ర ఇతర ప్రదేశాలకు వెళ్లడానికి చాలా వీలు ఉంటుందని వెల్లడించారు.జయశంకర్ భూపాలపల్లి కాటారం వెళ్లడానికి వీలు ఉంటుందని, ఆరెంద, మల్లారం, వెంకటాపూర్, దామెర కుంట, ఈ గ్రామాలలో ప్రజలకు రవాణా పరంగా వైద్య, విద్య పరంగా చాలా ఉపయోగపడుతుంది అన్నారు. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. మానేరు పై బ్రిడ్జి అరెంద మీదుగా దామెరకుంట నిర్మాణానికి రూ.203 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల, దామరకుంట గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్ కు వచ్చిన మేకపిల్ల

### కాలు విరగకొట్టాడని ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మహిళ



ములుగు, డిసెంబర్ 20, సూర్య : ఓ మహిళ తన మేక పిల్లను తీసుకొని పోలీస్ స్టేషన్ కు వచ్చింది. పోలీసులు ఏంటమ్మా అని అడిగితే నా మేక పిల్లను ఎవరో కొట్టారు, కాలు విరిగింది, కొట్టిన అతనిపై కేసు పెట్టేందుకు వచ్చిన అని తెలిపింది. దీంతో మేకపిల్లతో పోలీస్ స్టేషన్ కు వచ్చిన మహిళను చూసి పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ములుగులోని సుభాష్ కాలనీలో నివాసం ఉంటున్న యాసం లక్ష్మీ అనే మహిళ చిన్న మేకపిల్లను సాకుతోంది. అయితే తన మేకపిల్లను బీహార్కు చెందిన వలస కూలీ బండరాయితో కొట్టడంతో కాలు విరిగిందని, దీంతో సదరు వ్యక్తిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు వచ్చినట్లు లక్ష్మీ వెల్లడించారు. మూగ జీవి అయిన మేకపిల్లపై దాడి చేసిన వ్యక్తిని శిక్షించాలని పోలీసులను కోరారు. కాగా, మేకను కొట్టిన వ్యక్తిని పిలిపిస్తామని చెప్పడంతో ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయింది.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న నూతన సర్పంచులు

### కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



టేకుమట్ల డిసెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల జరిగిన రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన పలువురు సర్పంచులు కాంగ్రెస్ గూటికి చేరి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆసిరెడ్డిపల్లి గ్రామ స్వతంత్ర నూతన సర్పంచ్ జక్కుల కుమారస్వామి, అంకుషాపూర్ గ్రామ స్వతంత్ర నూతన సర్పంచ్ కారుపాకల సునీత సాగర్, బూర్నపల్లి గ్రామ బి ఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్, టేకుమట్ల స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మేరుగు రాంబాబు లకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచులందరూ గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నూతన సర్పంచులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు తోట గట్టయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, రామకృష్ణాపూర్ (టి ) సర్పంచ్



గునిగంటి రజిని మహేందర్ గౌడ్, పంగిడిపల్లి సర్పంచ్ గంధం సారయ్య, పెద్దంపల్లి సర్పంచ్ వ్యాసన వేణి శ్రీలేఖ సతీష్ రావు, రామకృష్ణాపూర్( టి ) ఉప సర్పంచ్ కౌడ గాని నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష టైం టేబుల్ ను సవరించాలి

### టియస్ యూటీఎఫ్ డిమాండ్

### టీఎస్ యుటిఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా పత్రి కిరణ్, కార్యదర్శిగా పోడెం ప్రసాద్



ఏటూరునాగారం,డిసెంబర్ 20,మేజర్ న్యూస్ సూర్య: మార్చి నెల 2026 లో జరగనున్న పదవ తరగతి టైం టేబుల్ ను సవరించాలని టిఎస్ యుటిఎఫ్ (యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్) సంఘ జిల్లా అధ్యక్షులు పొడెం సమ్మయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఆవరణలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు పత్రి కిరణ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య హాజరై మాట్లాడుతూ, 2026 మార్చి



లో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన టైం టేబుల్ కేవలం ఏడు పేపర్లకే దాదాపు 35 రోజులు నిర్ణయించడం అనాలోచితంగా ఉందన్నారు. పరీక్ష పరీక్షకు నాలుగు నుండి ఆరు రోజులు విరామం ఇవ్వడంతో విద్యార్థుల్లో ఆసక్తి తగ్గి,అనవసర ఒత్తిడి పెరుగుతుందని, ఒక పరీక్షకు ఒక్కరోజు విరామం చాలు అనేది విద్యావేత్తల అభిప్రాయమన్నారు. ప్రభుత్వం పునరాలోచించి టైం టేబుల్ సవరించాలని కోరారు. సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కేంద, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.అనంతరం టీఎస్ యుటిఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక నిర్వహించగా,ఏటూరునాగారం మండల అధ్యక్షుడిగా పత్రి కిరణ్,ప్రధాన కార్యదర్శిగా పోడెం ప్రసాద్, ఉపాధ్యక్షులుగా మడే చిట్టి బాబు, ఎట్టి స్వరూప,కోశాధికారిగా మండప సంతోష్, కార్యదర్శులుగా సిహెచ్ సుమన్, ఎం.శ్రావణ్ కుమార్, ఎన్.వంశీ ప్రశాంత్, ఎన్.రజిని, బీ.రూప, వి.జగన్, ఎండి.మున్వర్, పి.సరిత, ఎన్.రామచంద్రరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

గణపురం రూరల్, డిసెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పలు గ్రామాల్లో మృతుల కుటుంబ సభ్యులను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. బస్వరాజు పల్లి గ్రామ నికి చెందిన కట్ల సాయిలు, బూడిదల స్వామి, సీతరాంపురం గ్రామంలో మగ్రి వెంకటయ్య, బాలాజీ రామాచారి - సంధ్య, ఎలకపల్లి రమేష్ అదే విధంగా బంగ్లాపల్లి గ్రామానికి చెందిన ధరంసోత్ సమత, మారపాక భాగ్య ఇటీవల మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బి అర్ స్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి పరశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ సీతారాంపూర్ సర్పంచ్ తోట రాకేష్ నాయకులు మార్త శ్రీనివాస్ మంద అశోక్ రెడ్డి చింతరెడ్డి పాపిరెడ్డి పరశురాంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ యాదవ్ సీతారాంపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల వెంకటేష్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాంగ్‌రూట్‌లో వస్తే బండి సీజ్



## తెలంగాణలో 'అరైవ్.. అలైవ్' స్పెషల్ డ్రైవ్

ఖాజీపేట డిసెంబర్: 20 మేజర్ న్యూస్ సూర్య తెలంగాణలో పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలు రాష్ట్రంలో రోజూ సగటున 20 మంది మృతి 'అరైవ్.. అలైవ్' పేరుతో పోలీసుల ప్రత్యేక కార్యక్రమం హైవేలపై రాంగ్ రూట్‌లో వస్తే వాహనం అక్కడికక్కడే సీజ్ తెలంగాణలో రహదారి భద్రత తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ సగటున 74 ప్రమాదాలు జరుగుతుండగా, సుమారు 20 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ గణాంకాలు రాష్ట్రంలో నెలకొన్న భయానక పరిస్థితికి అద్దం పడుతున్నాయి. వాహనదారుల నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గతేడాది రోజుకు సగటున 52 వేల ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదు కాగా, ఈ ఏడాది ఆ సంఖ్య 72 వేలకు చేరడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఈ ప్రమాద ఘంటికల నేపథ్యంలో తెలంగాణ పోలీసు శాఖ కఠిన చర్యలకు ఉపక్రమించింది. కేవలం జరిమానాలతో మార్పు సాధ్యం కాదని భావించి, నిబంధనలను కఠినతరం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 'అరైవ్.. అలైవ్' (%ూతీతీఱఙవ.. ూశ్రీఱఙవ%) పేరుతో రాష్ట్రవ్యాప్తంగా భారీ అవగాహన కార్యక్రమాలను ప్రారంభించింది. అతివేగం, సిగ్నల్ జంపింగ్, మద్యం తాగి వాహనం నడపడం వంటి తీవ్రమైన తప్పిదాలపై ప్రత్యేక నిఘా పెట్టింది. రాబోయే రోజుల్లో నిబంధనలను మరింత కఠినంగా అమలు చేయనున్నారు. ముఖ్యంగా హైవేలపై రాంగ్‌రూట్‌లో ప్రయాణించే వాహనాలను అక్కడికక్కడే స్వాధీనం చేసుకోవాలని యోచిస్తున్నారు. కేవలం శిక్షలే కాకుండా, మానవీయ కోణంలోనూ మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రహదారి ప్రమాదాల్లో తమ వారిని కోల్పోయిన కుటుంబాల అనుభవాలను వాహనదారులతో పంచుకునే కార్యక్రమాలు చేపట్టనున్నారు. వారి ఆవేదనను వినడం ద్వారానైనా వాహనదారుల్లో మార్పు వస్తుందని, తద్వారా రహదారులను సురక్షితంగా మార్చవచ్చని పోలీసులు ఆశిస్తున్నారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్

- రాజీమార్గమే రాజ మార్గం
- లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం
- పెద్ద వంగర ఎస్సై ప్రమోద్ కుమార్



పెద్దవంగర, డిసెంబర్ 20, (సూర్య న్యూస్): జాతీయ లోక్ అదాలకుల ద్వారా ప్రజలకు సత్వర న్యాయం జరుగుతుందని పెద్దవంగర ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ లకు కక్షిదారులు సద్వినియోగ పరుచుకోవాలని, తొర్రూర్ కోర్టు నందు ఆదివారం జాతీయ లోక్ అదాలత్ కమిషనరేట్ వ్యాప్తంగా నిర్వహించబడుతుందని, కోర్టు పరిధిలో ఉన్న మద్యం తాగి వాహనాలు నడుపుతూ మరియు భూమికి సంబంధించిన కేసులు, చీటింగ్ కేసులు, క్షణికావేశంలో కొట్టుకున్న కేసులు, యాక్సిడెంట్ కేసులు మరియు ఇతర కేసులన్నింటిని లోకాదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం లభిస్తున్నందున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.

## రెండు లారీలు ఢీ...

- తప్పిన ప్రమాదం








దంతాలపల్లి,డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున రెండు లారీలు ఢీకొన్న ప్రమాదంలో లారీలు నుజ్జునుజ్జు అయ్యాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని రత్నం జిల్లా నుండి ఆంధ్రపదేశ్లోని విజయవాడకు (డిఓసి) కోళ్ల ధాన లోడ్తో ఆర్ జె 09 జిసి 2263 నెంబర్ గల లారీ వెళ్తుండగా పోలీస్ స్టేషన్ సమీపంలో టైర్ పంచర్ అవడంతో రోడ్ పక్కకు ఆపారు. ఆగివున్న లారీని ఏపి15 టిబి 8940 నెంబర్ గల లారీ గ్రానైట్ లోడ్తో ఖమ్మం వైపు వెళుతున్న ఆగివున్న లారీ డీ కొట్టడంతో లారీలు నుజ్జునుజ్జు అయ్యాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదాలకు గురైన లారీలను పక్కకు తప్పించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ పున్నం చందర్



గూడూరు డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని మరిమిట్ట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలవంచిన అభ్యర్థి భానోత్ పున్నం చందర్ ఎన్నికల ప్రచారంలో గ్రామ అభివృద్ధి ఎజెండా పాటు తాను గ్రామంలో ఎవరి ఇంట్లో శుభకార్యాలకు చనిపోయిన ఇంట్లో దిన కార్యాలకు ఫ్రీగా టెంట్ సామాగ్రిని అందజేస్తానని వాగ్దానం చేసి సర్పంచ్ గా విజయం పొందారు శనివారం రోజున మర్రిమిట్ట గ్రామం లో దనసరి ఎల్లమ్మ, మరణించగా గ్రామ సర్పంచ్ బానోత్ పూన్నం చందర్ మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి ఎలక్షన్ లో మాట ఇచ్చిన ప్రకారంగా చావు కార్యానికి టెంట్ కుర్చీలు టెంట్ హౌస్ సంబదించిన వస్తువులు అందజేశారు కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుల తాటి సునీల్, ఉప సర్పంచ్ రవి,సయ్యద్ కరీం, వాంకుడోత్ జగన్,ఏర్రయ్య,హుస్సేన్,వార్డ్ మెంబర్లు, మమత,చింత రాకేష్ ,భారతి, గ్రామ కార్యకర్తలు వంకుడోత్ వెంకన్న, వెంకటనారాయణ,రాజు,జల్లి,సైదులు,వెంకన్న,ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఓడినా ప్రజాసేవలోనే కొనసాగుతా

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్



దంతాలపల్లి, డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి,సెంట్రల్ ఫిలిం సెన్సార్ ప్యానెల్ బోర్డు మెంబర్ చీకటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ బలపరిచిన దంతాలపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేసి ఓడినప్పటికీ ప్రజా సేవలోనే కొనసాగుతానని అన్నారు.గెలుపు ఓటములు సహజమేనని అన్నారు.సుమారు 22 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నానని గతంలో 2013 ఎన్నికల్లోఎంపీటీసీగా,2019 ఎన్నికల్లో జెడ్పిటిసిగా పోటి చేసిఎన్నికల్లో ఓడినప్పటికీ మనోధైర్యం కోల్పోకుండా మళ్ళీ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేశానని, ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల్లో ఓడినప్పటికీ బాధపడడం లేదని, ఓడించిన ప్రజలే మరోసారి గెలిపించడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నాం అన్నారు.గెలుపు ఓటములు ప్రజాస్వామ్యంలో సహజమని సర్పంచ్ ఎన్నికల్లో పాల్గొని నాకు ఓటు వేసిన ఓటరు మహాశయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలని,ఎన్నికలు ముగిశాయని ఇక పై ప్రజల సమస్యల పరిష్కారం, ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. గెలిచినవారు బాధ్యతాయుతంగా ఉండాలని, ఓడిన వారు ధైర్యంగా ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## నూతన సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు గ్రామానికి

# మంచి సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలి

- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్
- గూడూరు మండల నూతన సర్పంచ్ ఉప సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్







గూడూరు డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): నూతన సర్పంచులు ఉప సర్పంచులు గ్రామానికి మంచి సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు శనివారం రోజున మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి కళ్యాణమంటపంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచ్ ల ,ఉపసర్పంచుల అభినందన సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ నూతనంగా గెలుచుకున్న సర్పంచ్ ఉప సర్పంచ్లను సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నారు. రానున్న ఎం పీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా ఉండి నియోజకవర్గంలో అన్నిస్థానాల్లో విజయం సాధించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్, మేజర్ గ్రామపంచాయతీ గూడూరు వాంకుడోత్ సునీత,ఉపసర్పంచ్ చంటి స్వామి, కాంగ్రెస్ పార్టీ గూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్, నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి రసూల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే లక్ష్యంగా పని చేయాలి

- రామ్మూర్తిని సన్మానించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్





పెద్దవంగర,డిసెంబర్ 20, (సూర్య న్యూస్):ప్రజా సమస్యలే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ అన్నారు. శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రం విశ్రాంతి భవనం నందు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన నాంచారి మడూర్ సర్పంచ్ బంగారు రమేష్, బొడ్లడ సర్పంచ్ వెంకన్న మరియు వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులుగా గెలుపొందిన పెద్దవంగర మండల హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి లను నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ టీం సభ్యులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ ద్వారా ప్రజలకు అనునిత్యం సేవ చేయడమే కాకుండా రాజకీయాలలో కూడా గెలుపొంది ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా హ్యూమన్ రైట్స్ సభ్యులు పనిచేయడం ఎంతో గర్వకారణమని ప్రతి ఒక్కరు అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గెలుపొందిన సభ్యులందరినీ అభినందించారు. ఈ కార్య క్రమంలో తొర్రుర్ డివిజన్ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్, హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు వీరస్వామి, యాకయ్య, నరేష్, శ్రీకాంత్, శ్రీను, ఉన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి



ఆత్మకూరు డిసెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలో శతాధిక వృద్ధురాలైన తనుగుల ఎల్లమ్మ మృతి చెందారు. వారి మృతితో కొడుకులు, బిడ్డలు, మనుమలు, మనవరాళ్లు,కొడుకుల మనుమలు -మనవరాళ్లు, బిడ్డల మనుమలు-మనవరాళ్లు, మనుమల మనుమలు మనవ రాళ్లు తీవ్ర దిగ్భ్రా ంతి, సంతాపం వ్యక్తం చేశారు. మృతు రాలికి 100 సంవత్సరాల పైన ఉంటారని కుటుంబ సభ్యులు తెలియజేశారు. మృతురాలి అంత్య క్రియలు కుటుంబ సంప్రదాయాల ప్రకారం నిర్వహించినట్లు తెలిపినారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్లను సన్మానించిన ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



కొడకండ్ల,డిసెంబర్ 20మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కొడకండ్ల మండలం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మెజార్టీ సంఖ్యలో విజయం సాధించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో త్వరలో జరగబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లోను కొనసాగించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు కోరారు. శనివారం మండలంలో నూతనంగా ఎన్నికైనటువంటి 17 మంది కాంగ్రెస్ సర్పంచ్లతో పాటు ఉపసర్పంచ్ లను పాలకుర్తి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ కొడకండ్ల మండలంలో నాయకులు కార్యకర్తలు అంతా సమిష్టిగా కలిసికట్టుగా కృషిచేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని, ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులను కొనసాగించి మండలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని చాటి చెప్పాలని వారు కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన 17 గ్రామాల సర్పంచులను వివిధ గ్రామాలకు చెందిన ఉపసర్పంచ్లను వారు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ మండల సీనియర్ నాయకులు యువజన నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణితం జీవితానికి వెలుగునిచ్చే దారి

- ఎంఈఓ కాలేరు యాదగిరి



కేసముద్రం,డిసెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల యందు తెలంగాణ గణిత ఫోరం, విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు శనివారం మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో 5 గురు బాలురు12 మంది బాలికలు పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్ అనంతరం మండల శాఖ అధ్యక్షులు తండ సదానందం అధ్యక్షతన జరిగిన సమావేశానికి మండల విద్యాధికారి కాలేరు యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. గణితం జీవితానికి వెలుగునిచ్చే మార్గమని కొనియాడారు. ఆధునిక కాలంలో గణితం లేకుండా జీవితాన్ని ఊహించలేవని, గణితం కేవలం సంఖ్యలు సూత్రాలు మాత్రమే కాకుండా ఆలోచన శక్తిని, తార్కికతను, సమస్యల పరిష్కారాన్ని చూపు తోందని సూచించారు. అందుకనే విద్యార్థులు గణితాన్ని చూసి భయ పడకుండా ఆసక్తిగా నేర్చుకుంటే వారి భవిష్యత్తు బంగారు మయ మవు తుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల మీడియంలో ప్రథమ బహుమతి డిహరిని జడ్.పి.హెచ్.ఎస్ కల్వల, ద్వితీయ బహుమతిని మనోహర్ జడ్పిహెచ్ఎస్ తాళ్ల పూస పల్లి, తృతీయ బహుమతి కే అక్షయ జెడ్పిహెచ్ఎస్ పెనుగొండ గెలుచుకొని జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, టాలెంట్ టెస్ట్ జిల్లా పరిశీలకులు పాండురంగ, దుర్గా ప్రసాద్, టీఎంఎఫ్ ప్రధాన కార్యదర్శి రాచకొండ ఏకాంబరం, కోశాధి కారి ఆకుల మధు, గణిత ఉపాధ్యాయులు ధనసరిఏలేంద్ర, జే.వీర స్వామి,ఈ.శ్రీనివాస్, ఆర్.యాదగిరి,ఎం బీముడు, పాఠశాల ఉపాధ్యాయులు బి.సత్యనారాయణ, వి. నాగేందర్, ఆర్‌బిక్షపతి, వి.రాజేంద్ర చారి, వి రాము, కే రాములు, ఎండి జుబేర్ అలీ, ఎస్ రాధ, లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవాభావం పెంపొందించుకోవాలి

## - ఎంపీపీఎస్ నర్సింహుల గూడెంకు హ్యాండ్ మైక్ బహుకరించిన పుణ్యమూర్తి,రేణుఖ దంపతులు



కేసముద్రం,డిసెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఒక్కరూ సేవా భావం పెంపొందించుకోవాలని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. పేరెంట్ టీచర్స్ సమావేశంలో భాగంగా శనివారం మండలంలోని ఎంపీపీఎస్ నరసింహుల గూడెం పాఠశాలలో పోషణ ఆహారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ కాలేరు యాదగిరి, తాళ్ళపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కురవి మండలానికి చెందిన తాటికొండ పుణ్యమూర్తి, రేణుక దంపతులు వారి తల్లిదండ్రులైన దివంగత బుచ్చయ్య,వరమ్మ జ్ఞాపకార్థం రూ.12 వేల విలువైన బ్లూటూత్ సౌండ్ బాక్స్ ను పాఠశాలకు ఉచితంగా అందజేయగా ఎంఈఓ కాలేరు యాదగిరి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, గ్రామ సర్పంచ్ బాలు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.భాస్కర్, ఉపాధ్యాయులు ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. పోషణ ఆహార దినోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకువచ్చిన వివిధ రకాల ఆహార పదార్థాలు ఎంతో రుచికరంగా ఉన్నాయని,తల్లిదండ్రులు తమ ఇంటి వద్ద పిల్లలకు పోషకాహారాన్ని అందించాలని కోరారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో ప్రతిదినము విద్యార్థులు 100 శాతం హాజరవుతున్నారని, దీనిని ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షిస్తూ ఉపాధ్యాయులను అభినందించారు. గ్రామ సర్పంచ్ బాలు నాయక్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలకు హ్యాండ్ మైక్ సెట్ బహుకరించిన పుణ్యమూర్తి,రేణుఖ దంపతులకు ఎంఈఓ కాలేరు యాదగిరి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కూడా కనకయ్య పాఠశాల హెచ్ఎం భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమ్య, అంగన్వాడీ టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



కేసముద్రం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): డిసెంబర్ 26న జరిగే సిపిఐ ఆవిర్భావాన్ని దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్, మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు. శనివారం కేసముద్రం మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం గుండెల కొమరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ 26 డిసెంబర్ 1925 సంవత్సరంలో కాన్పూర్లో సిపిఐ ఆర్భవించింద న్నారు. రవి అస్తమించని బ్రిటిష్ చెర నుంచి మాతృభూమిని విముక్తి చేయాలని, దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని సిపిఐ పోరాడిందన్నారు.దేశ స్వతంత్ర పోరాటంలో అనేక త్యాగాలు, బలిదానాలతో పాటు అనేక కుట్ర కేసులను సిపిఐ నాయకులపై బ్రిటిష్ ప్రభుత్వం జైలుకు పంపించిందన్నారు. కార్మికులకు రైతులకు చట్టాలు కావాలని పోరాటం చేసిందన్నారు. అందరికీ విద్య, వైద్యం ఉచితంగా అందించాలని, బ్యాంకులను జాతీయ కరణ చేయాలని, 18 సంవత్సరాల నిండిన యువకులకు ఓటు హక్కు కల్పించాలని పోరాడింది సిపిఐ పార్టీ మాత్రమే అని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో నిజం నిరంకుశ పాలన నుంచి విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచి 3,500 గ్రామాలను విముక్తి చేసింది భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సిపిఐ కీలకపాత్ర వహించింద న్నారు. దేశంలోని బిజెపి సర్కార్ మతం పేరుతో ఘర్షణలు రేపుతూ, కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు దేశ సంపదను ధారాదత్తం చేస్తుందన్నారు. వందేళ్ళ సుదీర్ఘ చరిత్ర గలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో డిసెంబర్ 26న జరిగే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పూజారి రవి, చొప్పరి వెంకటయ్య, దాసరి సాయిలు, సురేష్, దాసరి యాకయ్య, శ్రీను,దేవేందర్, వీరబాబు పాల్గొన్నారు.

# గూడూరు మండలంలో తొమ్మిది చెరువులలో చేప పిల్లల పంపిణీ





గూడూరు డిసెంబర్ 20 మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున మండల కేంద్రంలోని చంద్రుని చెరువులో 70 వేల చేప పిల్లలను విడుదల చేశారు అనంతరం చెరువు సొసైటీ అధ్యక్షులు పూనెం ఎర్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా తమకు చాలా ఉపయోగం జరుగుతుందని రాష్ట్రప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని తొమ్మిది చెరువులలో 5,64000 చేప పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్య నారాయణ, మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్, మండల ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ వేణు మర్రిమిట్ట సర్పంచ్ బానోత్ పున్నం చందర్, హుస్సేన్, బానోతు శ్రీను, బానోత్ మల్సూర్,బానోతు రమేష్, భావ్ సింగ్ ,బానోత్ హుస్సేన్, బూర వెంకన్న చింతసత్యం పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో గుడిసె దగ్ధం



ఇనుగుర్తి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో సఫాయి వర్కర్ గా పని చేస్తున్న పుర్రం భిక్షం ఇంటిలో ఉదయం 7 గంటలకు విద్యుత్ షాట్ సర్క్యూట్ అవ్వడంతో మంటలు చెలరేగి వారు నివాసం ఉంటున్న గుడిసె మంటల్లో కాలి దగ్ధం అయ్యింది. ఈ ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయిన తన చిన్న కుమారుడిని ఇంటి పక్కన వారు గమనించి బయటికి తీసుకొచ్చి కాపాడడంతో తృటిలో ప్రాణాపాయం నుండి బయట పడ్డాడు. ఈ ప్రమాదంలో వారి నిత్య అవసర వస్తువులు బియ్యం, బట్టలు, మిరపకాయలు, 2 మంచాలు మరియు మరికొన్ని వస్తువులు మొత్తం కాలిపోయాయి. సుమారు 25వేల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది.ఈ విషయం తెలుసుకున్న స్థానిక తాహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. నష్టపోయిన తన కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లుతో పాటు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని బాధితుడు అధికారులను కోరారు.

# క్రిస్మస్ పండుగకి విరాళం అందజేత



లింగాలఘణపురం డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) : కళ్లెం గ్రామం లో బెడబుడగజంగాల కాలనీ నందు క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని ఈ రోజు చర్చి పండుగ సందర్బంగా వారిని కలిసి వారికీ 10,000 అక్షరాల పదివేల రూపాయలు అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు.తదానంతరం వారు శాలువాతో సత్కారించి గౌరవించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు,గ్రామ ఉపసర్పంచ్, వార్డుమెంబర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంతకు ముందు ఒక లెక్క ఇకపై మరో లెక్క

- ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పని చేయాలి
- పదవిని బాధ్యతగా వ్యవహరించాలి
- రెండేళ్లలో నియోజకవర్గానికి రూ.300కోట్లు అభివృద్ధి పనులు
- రూ.25కోట్లతో 100పడకల ఆస్పత్రికి శంకుస్థాపన
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్



మరిపెడ, డిసెంబర్20,మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా రెండేళ్ల పాటు అధికారులు,నాయకులు, కార్యకర్తలతో ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగాయని,నేటి మొదలు ప్రభుత్వ పథకాల అనుసంధాన కర్తలుగా సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు మెంబర్లు పని చేయాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ దిశా నిర్ధేశం చేశారు.ఇంతకు ముందు ఒక లెక్క.. ఇప్పటి నుంచి మరో లెక్క అంటు నూతనంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు మెంబర్లలో 'విప్' జోష్ నింపారు.రాబోవు ఐదేళ్ల పాటు గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ పని చేయాలని సూచించారు.శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ నూతన సర్పంచుల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ పులి అనీల్ కుమార్ తో కలిసి హాజరైయ్యారు.తొలుత మరిపెడ మునిసిపల్ కేంద్రంలో రూ.25కోట్లతో నిర్మించనున్న 100పడకల ఆస్పత్రికి నూతన సర్పంచులతో,కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వచ్చి భూమి పూజ చేశారు. అనంతరం సభలో 'విప్' మాట్లాడుతూ సర్పంచ్ పదవిని ఎన్నికైన వారు బాధ్యతగా తీసుకుని హుందాగా వ్యవహరించాలని,గతంలో ఉన్న శత ృత్వాలను మరచి అందరితో కలిసి ముందుకు సాగాలన్నారు.గ్రామ పంచాయతీల్లో నెలకొని ఉన్న సమస్యలను ఇంటింటికి వెళ్లి తెలుసుకోవాలని, ప్రతి ప్రజాప్రతినిధి నిష్పక్షపాతంగా పని చేయాలన్నారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారిక ప్రభుత్వం ద్వారా పథకాలు అందించాలన్నారు. పార్టీకి చెందిన అందరిని కలుపుకుని పోవాలని,పార్టీలో నమ్మకద్రోహులను వదిలేదని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన లబ్ధిని పొంది బీఆర్ఎస్ పార్టీ నుంచి బరిలో నిలిచిన వారికి త్వరలోనే బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఇకపై కాంగ్రెస్ కార్యకర్తలు నిర?యాధికారం మేరకే పథకాలు వర్తింప జేస్తామన్నారు.యువతకు ప్రాధన్యత కల్పించాలని,ప్రతి బూత్ లో కనీసం ఐదుగురు యువకులు పార్టీకి అనుసంధాన కర్తలుగా, సోషల్ మీడియా ఇన్ ప్యూలెన్సర్లుగా ఉండాలన్నారు.గ్రామాలను స్వఛరేగా ఉంచుతు ప్రజలను ఆరోగ్యంగా ఉంచేలా ప్రణాళికలు చేయాలని,ప్రతి రెండో శనివారం గ్రామంలో శ్రమదానం కార్యక్రమం తప్పని సరిగా చేయాలన్నారు.

**వచ్చే ఎన్నికల్లో కలిసి కట్టుగా పని చేయాలి**

అతి త్వరలోనే మునిసిపల్, ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలు ప్రభుత్వం నిర్వహిస్తుందని, అందుకోసం గెలుపొంది ప్రతి ఒక్కరూ పార్టీ కోసం అహర్నిషలు క ృషి చేయాలన్నారు.క్షేత్రస్థాయిలో పని చేసిన వారికే పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో జరిగిన ఓటములకు కారణాలు, తప్పు చేసిన వారి జాబితాను వారం రోజుల్లో పరిశీలించి తనకు అందజేయాలని అన్ని మండలాల అధ్యక్షులను ఆదేశించారు. వచ్చే అన్ని ఎన్నికల్లో తాను నిర?యించిన వ్యక్తినే అభ్యర్థిగా పరిగణించాలని, కుదరదు అన్న వారిని ఉపేక్షించను అన్నారు.

**నియోజకవర్గానికి రూ.300కోట్లు..**

తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుంచి నియోజకవర్గానికి రూ.300కోట్ల పనులు మంజూరు చేయించానన్నారు. మరిపెడలో వంద పడకల ఆస్పత్రికి గత ప్రభుత్వంలో మంజూరైనా ఫైనాన్స్ క్లియర్ చేయకుండా కేవలం ప్రచారం మాత్రమే చేశారన్నారు.తాను రెండేళ్ల పాటు శ్రమించి రూ.25కోట్లకు ఫైనాన్స్ క్లీయరెన్స్ తీసుకుని వచ్చి నేడు మరిపెడలో వంద పడకల ఆస్పత్రికి భూమి పూజ చేశానని అన్నారు. అదే విధంగా డోర్నకల్ మండలంలో రూ.10కోట్లతో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్, అయ్యగారిపల్లి వద్ద రూ.160కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్,మరిపెడలో మునిసిఫ్ కోర్టు,మంజూరు చేయించానన్నారు. ఆయా కార్యక్రమాల్లో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, మైనార్టీ నాయకులు షేక్ అప్జల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మూడు మండలాల ఇంఛార్జి కాలం రవీందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీను, కాంట్రాక్టర్ చంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ సుధాకర్ నాయక్,వైస్ చైర్మెన్ ఐలమల్లు,నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- నాలుగు డీఏల బకాయిలు చెల్లించాలి
- పెన్షనర్లకు నగదు రహిత నాణ్యమైన వైద్య సేవలు అందించాలి
- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్పర్సన్ అసోసియేషన్
- జిల్లా ప్రధాన కార్యదర్శి కాయిత వీరయ్య



మరిపెడ,డిసెంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య):అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్పర్సన్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ కాయిత వీరయ్య అన్నారు. శనివారం "పెన్షనర్స్ డే"ను పురస్కరించుకుని మరిపెడ మండల కేంద్రంలోని మైనార్టీ కాలని లో పెన్షనర్ల పితామహుడు డిఎస్ నకారా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.అనంతరం ఆ సంఘం మరిపెడ మండల అధ్యక్షుడు గాదె అశోక్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల సంబంధించి నాలుగు విడతల డీఏ పెండింగ్లో ఉందని సత్వరం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వ ృద్ధాప్యంలో అనారోగ్య పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో నగదు రహిత వైద్యం అందక పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే పెన్షనర్లకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వై ద్యం అందేవిధంగా చూడాలన్నారు.నాలుగు డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు.పిఆర్సి ప్రకటించాలని,మెడికల్ బిల్స్ కూడా వెనువెంటనే అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏరియల్సు కూడా క్లియర్ చేయాలని,టీజీ ఆర్టిసిలో సీనియర్ కోటా కింద 50 శాతం రాయితీ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోడిశాల వీరయ్య,జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ. వీరస్వామి,జిల్లా కోధికారి దార ముత్తయ్య,జి. వెంకన్న,ఏసుదాసు,షేక్. మదార్,కార్యవర్గ సభ్యులు బి.వెంకన్న, బాల్యానాయక్, ప్రేమలత,ఉష్షప్రియ,ఆర్. కమల,జి.మణి, బ్రహ్మయ్యా, ఇద్దయ్య, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ వార్షిక పరీక్షలకు సన్నద్ధంగా ఉండాలి

- కొత్తగూడ ఎస్ఐ రాజు కుమార్




కొత్తగూడ డిసెంబర్ 20 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షల నేపథ్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడ ఎస్ఐ రాజు కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజు కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షల సమయంలో భయాందోళనలకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో చదువుపై దృష్టి సారించాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ రోజువారీ అధ్యయన ప్రణాళికరూపొందించుకోవాలని, అనవసరమైన ఒత్తిడికి దూరంగా ఉండాలని తెలిపారు. అలాగే చెడు అలవాట్లు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అనుమానాలు ఉన్నా ఉపాధ్యాయులను సంప్రదించాలని, క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయం తప్పకుండా సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..

## ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ పై అవగాహన





దంతాలపల్లి, డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని నిదానపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏఈఓ దీక్షిత్ కుమార్ శనివారం రైతులకు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లో యూరియాను రైతులు ఏ విధంగా బుక్ చేసుకోవాలో వివరించారు.రైతులు యూరియా లభ్యతకు సంబంధించిన సమాచారాన్ని యాప్ లోనే చూసుకొని వారికి నచ్చిన షాప్ లో బుక్ చేసుకునే విధంగా వెసులుబాటు ఉన్నదని తెలిపారు.రైతులు నమోదు చేసుకున్న పంటల విస్తీర్ణం ఆధారంగా యూరియా బస్తాల కేటాయింపు జరుగుతుందని, వాటిని విడుతల వారీగా తీసుకోవాల్సి ఉంటుందని సూచించారు.కార్యక్రమంలో ఏఈఓ ఉదయ్,రైతులు పూజారి జనార్ధన్,గుండ్ల ఉపేందర్,చిర్ర యాకన్న,పెండ్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రజల మన్ననలు పొందేలా సేవలు అందించాలి

### - మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి





భీమదేవరపల్లి, డిసెంబర్ 20 (మేజర్ న్యూస్ సూర్య): గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రజలకు అంకితభావంతో సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. శనివారం ముల్కనూర్‌లోని తన స్వగృహంలో భీమదేవరపల్లి, ముల్కనూర్ గ్రామాల సర్పంచ్‌లుగా ఎన్నికైన మాచర్ల కుమారస్వామి, జాలి ప్రమోద్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ పారదర్శక పాలన అందించాలని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. ఐక్యతతో పని చేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపసర్పంచ్‌లు శనిగరపు ఐలయ్య, కాసగోని మమత బాలకృష్ణతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్లుగా బీసీలు గెలవడం బీసీ చైతన్యానికి ప్రతీక

### - 17శాతంకి రిజర్వేషన్ తగ్గించి బీసీ లను మోసం చేసిన ప్రభుత్వంపై ఆగ్రహం
### - 42శాతం రిజర్వేషన్ కోసం మరింత బలోపేతంగా బీసీ ఉద్యమం
### - జనగామ జిల్లా బీసీ జేఏసీ ఛైర్మన్ సెవేల్లి సంపత్





లింగాలఘణపురం డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రం నెల్లుట్ల కార్యాలయంలో సమావేశమైన జనగామ జిల్లా బీసి జేఏసీ స్టీరింగ్ కమిటీ ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 17శాతం రిజర్వేషన్ ఇచ్చి మోసం చేశారని, అయినప్పటికీ 50శాతం కి పైగా బీసీ సర్పంచ్ లు గెలిచి ప్రభుత్వం చెంప చెల్లుమనేల చైతన్యం చూపారని, ఇప్పటికైనా రాబోయే ఎంపిటిసి , జడ్పీటీసీ, ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ అమలు చేసే ఎన్నికలకు పోవాలని జనగామ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ సెవెల్లి సంపత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా సమావేశంలో జనగామ జిల్లాలో బీసీ ఉద్యమం బలోపేతం కోసం వచ్చే నెలలో గెలిచిన బీసీ , ఎస్సీ, ఎస్టీ,సర్పంచ్, ఉప సర్పంచ్ అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు మంగళంపల్లి రాజు,చౌదరిపల్లి శేఖర్, ప్రశాంత్ యాదవ్, సంపత్ యాదవ్, పండుగ హరీష్, పాశం శ్రీశైలం, అభినాష్, కొలిపాక నర్సింహులు, గన్ను కార్తీక్, కుమార్ యాదవ్, సందుల గట్టయ్య, కొండయ్య, సుభాష్ పాల్గొన్నారు.

## నేడు భారత్ వికాస్ పరిషత్ సర్వసభ్య సమావేశం



హసన్ పర్తి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య). భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ సర్వసభ్య సమావేశం ఆదివారం ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని బృందావన్ గోశాలలో నిర్వహిస్తున్నట్లు భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షుడు కార్యదర్శులు డి.సుధీర్ కుమార్, కే.సత్యనారాయణ గారు ఒక ప్రకటనలో తెలిపారు. బృందావన్ గోమిత్ర బృందావన్ సాంస్కృతి సంఘం, భారత్ వికాస్ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో గోమాతలకు ప్రత్యేక పూజలు, హెూమము నిర్వహించుతున్నట్లు తెలిపారు. సభ్యులు తమ కుటుంబాలతో సహా హాజరు కావలసిందిగా కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు సుధీర్ కుమార్ సత్యనారాయణ వివరించారు.

## ఓ వ్యక్తి తలపై రాయితో దాడి

### - బాధితుని తలకు గాయాలు
### - నిందితుని పై కేసు నమోదు చేసిన ఎస్ఐ పి.నరేష్

కేసముద్రం,డిసెంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): ఓ వ్యక్తి తలపై రాయితో దాడి చేయగా తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని మహమూద్ పట్నం గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు గుండెపూడి వెంకన్న భార్య గుండెపూడి నాగమణి చేసిన ఫిర్యాదు మేరకు కేసముద్రం సెకండ్ ఎస్ఐ పి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం రాత్రి బాధితుడు తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిలో నిద్రిస్తున్నాడు.ఎవరో తమ ఇంటి ముందు నిలబడి బిగ్గరగా అరవడం వినిపించడం తో బాధితుడు వెంకన్న అతని భార్య నాగమణి ఇద్దరు బయటకు వచ్చి చూడగా అదే గ్రామానికి చెందిన పిట్టల విజేందర్ అనే వ్యక్తి వారి ఇంటి ముందు నిలబడి ఉండి వాళ్లకు గతంలో ఉన్న గొడవల కారణంగా బాధితుడిని, అతని భార్యని అసభ్య కరమైన పదజాలంతో దూషించినట్లు తెలిపారు. బాధ్యుడు వెంకన్న నీవు ఎవరిని తిడుతున్నావు అని విజెందర్ ను ప్రశ్నించాడు. దీంతో విజేందర్ మరింత కోపంతో సమీపంలో ఉన్న రాయి తీసుకొని అకస్మాత్తుగా వెంకన్న పై దాడి చేసి అతని తలపై కొట్టాగా గాయాలయ్యాయి. బాధితుని భార్య కేకలు వేయడంతో నిందితుడు విజెందర్ అక్కడనుండి పారిపోయాడు. ఈ విషయమై బాధితుని భార్య నాగమణి శనివారం చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు కేసముద్రం సెకండ్ ఎస్ఐ పి.నరేష్ తెలిపారు.

## ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు



బచ్చన్నపేట డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల రమేష్ ఇంటి వద్ద మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు 25వ తేదీన క్రిస్మస్ సందర్భంగా ముందస్తుగా క్రైస్తవ సోదరీ సోదరులతో కలిసి మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఏసుప్రభువు జన్మదిన వేడుకలను ముందస్తుగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రభువు నీ ప్రార్థించి ప్రజలను కాపాడాలని లోకాని రక్షించాలని ప్రభువు పాపులను రక్షించడానికి వచ్చిన సంరక్షకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో దైవజనులు సోలో మెన్,మార్త, పైసా రాజశేఖర్, కర్రె అన్వేష్, మార్క్ లాజర్, స్వామి దాస్, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్





లింగాలఘణపురం డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లింగాలఘణపురం పాఠశాలలో తల్లితండ్రుల సమావేశం సందర్భంగా పోషకాహారంపై అవగాహన కల్పిం చేందుకు న్యూట్రిషన్ ఫుడ్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆరోగ్యం – పోషణ పై ప్రధానంగా చర్చించబడింది.ప్రత్యేకత ఏమిటంటే, తల్లిదండ్రులందరూ తమ తమ ఇళ్ల దగ్గర సులభంగా లభించే పదార్థాలతో తయారు చేసిన పోషకాహార వంటకాలను స్వయంగా తీసుకువచ్చి ప్రదర్శించారు.రాగి జావ, జొన్న రొట్టె, సజ్జ అన్నం, కూరగాయల వంటలు, ఆకుకూరల వంటలు, మిల్లెట్ ఆధారిత ఆహారం వంటి సాధారణమైన కానీ ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ ఫుడ్ ఫెస్టివల్ ద్వారా పిల్లలకు పోషకాహారంపై అవగాహన పెరిగింది.తల్లిదండ్రుల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై చైతన్యం వచ్చింది.ఇంటి దగ్గరే లభించే ఆహారంతో మంచి ఆరోగ్యం సాధ్యమని సందేశం వెళ్లింది.ఈ కార్యక్రమాన్ని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి సమన్వయంతో నిర్వహించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పిన ప్రజలు

- ప్రజలంతా కేసీఆర్ నాయకత్వం కోసం బీఆర్ఎస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారు
- గ్రామాల అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేయండి
- బీఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు దిశా నిర్దేశం
- అత్యధిక స్థానాలు సాధించి పూర్వవైభవం తెచ్చిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): అధికారాన్ని పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ నిర్వహించిన ఎన్నికలకు తెలంగాణ ప్రజలు ఓటుతోనే గట్టి గుణపాఠం చెప్పారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్స్ లో నిర్వహించిన నూతన సర్పంచ్ ఉపసర్పంచ్ ల సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార మదంతో పోలీసుల బలంతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్నో ప్రలోభాలకు గురి చేసినా! తట్టుకొని నిలబడి విజయం సాధించిన బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ ల పోరాట పటిమ అద్భుతమని అన్నారు. మండలంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన నూతన సర్పంచులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికలలో దేవరుప్పుల మండలంలో 61 శాతం ఓట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలలో 30 శాతానికి పడిపోయిందని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికలలో 31 శాతం ఉన్న బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో 60 శాతం ఓట్లు సాధించి పూర్వవైభవం ప్రదర్శించి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం యొక్క అహంకారానికి అడ్డుకట్ట వేస్తూ దూసుకెళ్తోంది అన్నారు. చిన్న చిన్న ఓటు బ్యాంక్ ఉన్న గ్రామాలను బెదిరించి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను వాళ్ళ పార్టీలో చేర్పించికొని గెలిచామని చెప్పుకుంటున్నారు. మేజర్ గ్రామాలన్నీ బీఆర్ఎస్ వైపే ఉన్నాయని ఈ ఎన్నికల్లో నిరూపించాయని అన్నారు. ప్రజల పక్షాన ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ బీఆర్ఎస్ మంచి ఆదరణ పొంది రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో ముందంజలో ఉండటం ఖాయమని అన్నారు. డబ్బు సంచులతో ప్రలోభపెట్టాలని చూసినా, బెదిరింపులకు పాల్పడినా ప్రజలు మాత్రం గులాబీ జెండా వైపే నిలిచారని అన్నారు. నామినేషన్ల దశ నుంచే మన అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. ఏకగ్రీవాల పేరుతో బెదిరించారు. అయినా సరే మన కార్యకర్తలు, నాయకులు గులాబీ జెండాను వదలలేదని ఈ గెలుపు బీఆర్ఎస్ కార్యకర్తల మనోధైర్యానికి నిదర్శనమని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని ఈ ఫలితాలు స్పష్టం చేశాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. పైగా కేసీఆర్ ఇస్తున్న పథకాలకు కోతలు పెట్టారు. ఈ మోసాన్ని ప్రజలందరూ గమనించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పారు. ప్రజలు కేసీఆర్ నాయకత్వం కోసం, బీఆర్ఎస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మెజారిటీ స్థానాల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే గెలిచారని అన్నారు. ప్రభుత్వం సహకరించకపోయినా.. మీరు ధైర్యంగా ఉండండి. మీ వెనుక పార్టీ ఉంది, కేసీఆర్ నేను ఉన్నాము ప్రజల పక్షాన నిలబడి కొట్లాడి నిధులు సాధించుకుందామన్నారు మీరంతా మీ గ్రామాల అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేయండి అని నూతన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు, వార్డ్ మెంబర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ జిసిసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్ పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ ఏఎంసి మాజీ డైరెక్టర్ కూతాటి నరసింహులు నాయకులు జేరిపోతుల సాయిలు ఎండి మజార్ పాషా అనంతోజు కృష్ణమూర్తి రాజన్న నాయక్ నల్ల ఉమేష్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## షైన్‌లో ఘనంగా విద్యాస్త్ర - స్కల్స్ ద ఫ్యూచర్ కార్యక్రమం

ఖిలా వరంగల్, డిసెంబర్ 20 ,మేజర్ న్యూస్ సూర్య,ఖిలా వరంగల్ మండలం శివనగర్ లోని షైన్ హై స్కూల్లో శని వారం ఐ విల్ టీచ్ మై లెసన్ అనే అంశంపై విద్రాస్త్ర - స్కల్స్ ద ఫ్యూచర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు వారి లోని నైపుణ్యాన్ని చక్కగా కనబరిచారు. విద్యార్థుల సృజనాత్మకత వర్ణనతీతం అన్నారు వీక్షకులు. పిల్లలు వివిధ రకాల వేష ధారణలతో వీక్షకులకు కనువిందు కలిగిం చారు. ఈ కారక్రమానికి ముఖ్య అతిథులుగా షైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ , షైన్ స్కూల్స్ డైరెక్టర్ మూగల రమ విచ్చేసి విద్యా ర్థులను అభినందించారు. వి ద్యార్థి యొక్క " ఆల్ రౌండ్ డెవలప్మెంట్" కు అన్ని విధాలుగా సహ కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మానస, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జెడ్‌పీహెచ్‌ఎస్ విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన



బచ్చన్నపేట డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య ) బచ్చన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన గణిత ప్రతిభా పోటీల్లో జెడ్‌పీహెచ్‌ఎస్ పదమటికేశ్వాపూర్ పాఠశాల విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభతో ఘన విజయాన్ని సాధించారు. ఈ పోటీల్లో 10వ తరగతి విద్యార్థి ఎస్,మణికాంత్ ప్రథమ స్థానం, అదే తరగతికి చెందిన బి,నవనీత ద్వితీయ స్థానం కైవసం చేసుకొని పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన వీరు జిల్లా స్థాయి గణిత ప్రతిభా పోటీలకు ఎంపికయ్యారు.విద్యార్థుల ఈ అపూర్వ విజయం పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని, ప్రభుత్వ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు జాటోతు విజయ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలి

**- కొత్తకొండ జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం**



భీమదేవరపల్లి, డిసెంబర్ 20(మేజర్ న్యూస్ సూర్య): ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. 2026 జనవరిలో నిర్వహించనున్న జాతర ఏర్పాట్లపై శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆమె అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ%ౌ% జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, రహదారులు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిఎంహెచ్వో అప్పయ్య, ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఆలయ కార్య నిర్వహణాధికారి పి.కిషన్ రావు, ఎంఈఓ సునీతా రాణి, ఎంపీఓ నాగరాజు, ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, రాజు, దివ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచి ఆల్వాల నర్సింగరావు



బచ్చన్నపేట డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో చెప్పాల గణేష్ గత రాత్రి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నంగా వాహనాలు ఢీకొని మృతి చెందగా మృతుడు గణేష్ ఇంటి వద్దకు వెళ్లి అతని పార్థు దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికే సైన్స్ ఫెయిర్

## - పరకాల, వర్ధన్నపేట శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కెఆర్ నాగరాజు




హనుమకొండ టౌన్, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య, విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ లు దోహదపడతాయని పరకాల శాశన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్దన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు అన్నారు. పాఠశాల విద్యాశాఖ హనుమకొండ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన శనివారం హనుమకొండ సెయింట్ పీటర్స్ ఎడ్యూ స్కూల్ ఆవరణలో వైభవంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి.గిరి రాజ్ గౌడ్ సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఇరువురు ఎమ్మెల్యేలు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ ద్వారా రుగ్మతలను, మూఢనమ్మకాలను పారద్రోలాలని కోరారు. సాంకేతిక పరికరాలు అనేకం అందుబాటులోకి రావడంతో విద్యార్థులలో ఆలోచన శక్తి తగ్గి వాటి మీదనే ఆధారపడటం ఎక్కువైందన్నారు. ప్రకృతిని నాశనం చేస్తుండడం వల్లే అనేక రకాలైన అనర్ధాలు వస్తున్నాయన్నారు. ఇటీవల హనుమకొండ నగరానికి అకస్మాత్తుగా వచ్చిన వరదలే ఉదాహరణగా చెప్పారు. విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఉపాధ్యాయుల చేతిలో, పోలీసుల చేతిలో బెత్తం పోయిన కారణంగా విద్యార్థులలో క్రమశిక్షణ తగ్గుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్ మాట్లాడుతూ మూడు రోజులపాటు జిల్లాస్థాయి విద్యా ,వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జిల్లాలో ప్రతిభావంతమైన విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. చివరగా రాష్ట్రస్థాయికి ఎంపికైన ఇన్స్ ఫైర్ జిల్లా సైన్స్ ఫెయిర్ విజేతలకు శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె .ఆర్. నాగరాజులు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి, సీఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డి, డిసిఇబి కార్యదర్శి రామ్ ధన్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సదానందం గౌడ్ , సెయింట్ పీటర్స్ విద్యాసంస్థల అధినేత నారాయణరెడ్డి, సెయింట్ పీటర్స్ ఎడ్యూ స్కూల్ ప్రిన్సిపల్ హరిత, ట్రస్మా అధినేత సతీష్, ఎంఈఓ లు నెహ్రూ నాయక్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లోకి వలసల జోరు

## - 50 మంది కీలక నేతలు, కార్యకర్తలు పార్టీలో చేరిక
## - బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా నాగారం గ్రామం నుంచి వివిధ పార్టీల నుండి 50 మంది చేరిక
## - పార్టీ కండువ కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

లింగాలఘణపురం డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) : బిఆర్ఎస్ నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు గొరిగే అనిల్, మండల పార్టీ అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) నాయకత్వంపై నమ్మకంతో నాగారం గ్రామనికి చెందిన వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది ప్రముఖ నాయకులు మరియు కార్యకర్తలు ఈరోజు అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వివిధ రాజకీయ పార్టీల (కాంగ్రెస్, బీజేపీ మరియు ఇతర) నుండి వచ్చిన 50 మంది నాయకులకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కేసీఆర్ పదేళ్ల అభివృద్ధి పాలన, సంక్షేమ పథకాలు మరియు రాష్ట్ర ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు చేరిన నాయకులు తెలిపారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుండి కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ : పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ప్రజల పక్షాన నిలబడే శక్తులకు బీఆర్ఎస్ ఎప్పుడూ పెద్దపీట వేస్తుంది. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఈ చేరికలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటికే తిరుపతి, మోటికే శ్రీశైలం, కౌద అనిత, కొత్తపల్లి మహేందర్, మద్దూరి రాకేష్, మోటికె అనిల్, బోట్ల ఉప్పలయ్య, నాగులపల్లి శ్రీశైలం, సానికే సాగర్, దాసరి రాజు, శాద మనోజ్, సానికే యాదగిరి, ఉల్లెంగుల రాజు, బోట్ల రాములు, పెద్దగల్ల భాస్కర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# శానిటేషన్ పనులు చేయించాలి

## - మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్



పరకాల, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య, పరకాల పట్టణంలోని ఒకటో వార్డు లో క్రిస్టమస్ , నూతన సంవత్సర వేడుకలకు శానిటేషన్ పనులు చేపించాలని పరకాల మున్సిపల్ ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కమిషనర్ పేరు మీద ఇన్వార్డ్ సెక్షన్లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటో వార్డులో గల సిఎస్ఐ సెయింట్ పాల్ చర్చ్, షారోన్ ప్రార్థన మందిరం, యేసు స్వస్థత కల్వరి మినిస్ట్రీస్ మందిరాలలో క్రైస్తవ సోదర సోదరీమణులు అత్యంత వైభవంగా, ఎంతో భక్తిశ్రద్ధలతో డిసెంబర్ 25న ఏసుక్రీస్తు జన్మదిన , నూతన సంవత్సర వేడుకలను జరుపుకుంటారని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ప్రార్థన మందిరాల పరిసర ప్రాంతాలలో సానిటేషన్ పనులు సకాలంలో చేపించాలని, రాత్రి వేళల్లో మందిరానికి వెళ్తారు కాబట్టి లైటింగ్ ఏర్పాట్లు చేపించాలని తెలిపారు. మున్సిపాలిటీ తరఫున ప్రతి ఏటా ఏర్పాట్లు చేసే విధంగా ఈసారి కూడా ఏర్పాట్లు చేయించాలని కమిషనర్ వ్రాతపూర్వకంగా తెలిపారు.

# పోషణ విలువలపై అవగాహన సదస్సు





తరిగొప్పుల డిసెంబరు 20 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండలంలోని సోలిపురం గ్రామంలో ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచిని మరియు ఉపసర్పంచ్ ను శనివారం రోజున నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీనివాస్ ను మరియు ఉపసర్పంచ్ రవి ని పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు అనంతరం ఉపాధ్యాయులు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు మంచి పోషకాలకు తో కూడిన ఆహారాన్ని అందించాలని మరియు వారి తల్లిదండ్రులకు ఆహారంలో తీసుకునే పోషక విలువల గురించి వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల తరఫున అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ సుజాత హెచ్ఎం రాములు ఉపాధ్యాయులు పద్మజ పద్మావతి సారంగపాణి కార్తీక్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన గంగం నరసింహారెడ్డి



తరిగొప్పుల డిసెంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన జీడిగం విజయలక్ష్మి వయసు 90 సంవత్సరాలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ జనగామ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి శనివారం రోజున హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో తరిగొప్పుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జుల పోసి రెడ్డి రాజేష్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన గురుకుల విద్యాలయాల 11వ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు

- విద్యార్థుల భవిష్యత్తులో పీడీ, పీఈటీల పాత్ర కీలకం
- స్పోర్ట్స్ డిప్యూటీ సెక్రటరీ ఋతుమణి
- ఓటమిని పాఠంగా తీసుకొని గెలుపు దిశగా ముందుకెళ్లాలి
- జోనల్ అధికారి విద్యారాణి



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 20 మేజర్ న్యూస్ ): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల - కళాశాలలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. అండర్ - 19 కబడ్డీ విభాగంలో జోన్ - 7 మొదటి బహుమతి, జోన్ - 5 రెండో బహుమతి సాధించాయి. గేమ్స్, అథ్లెటిక్స్‌లో అండర్ - 14లో జోన్ - 4, అండర్ - 17లో జోన్ - 5, అండర్ - 19లో జోన్ - 7 విజేతలుగా నిలిచాయి. వ్యక్తిగత అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లలో అండర్ - 14 జోన్ - 4, అండర్ - 17 జోన్ - 5, అండర్ - 19 జోన్ - 7 గెలుపొందాయి. వాలీబాల్ అండర్ - 17లో జోన్ - 6 మొదటి, జోన్ - 3 రెండో బహుమతులుబీ అండర్ - 19లో జోన్ - 7 మొదటి, జోన్ - 6 రెండో బహుమతులు సాధించాయి. ఫుట్‌బాల్ అండర్ - 17, అండర్ - 19 విభాగాల్లో జోన్ - 5 మొదటి, జోన్ - 7 రెండో బహుమతులు గెలుచుకున్నాయి. హ్యాండ్‌బాల్ అండర్ - 17, అండర్ - 19 విభాగాల్లో జోన్ - 1 మొదటి, జోన్ - 6 రెండో బహుమతులు సాధించాయి. ఈ సందర్భంగా స్పోర్ట్స్ డిప్యూటీ సెక్రటరీ ఋతుమణి మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువును సమన్వయం చేసుకుంటేనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమన్నారు. విద్యార్థుల భవిష్యత్తులో పీడీ, పీఈటీల పాత్ర కీలకమని పేర్కొన్నారు. జోనల్ అధికారి విద్యారాణి మాట్లాడుతూ ఓటమిని పాఠంగా తీసుకుని గెలుపు దిశగా ముందుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస రావు, వైస్ ప్రిన్సిపాల్ ఎ. నరసింహులు గౌడ్, రవీందర్ విద్యా సొసైటీ పీఆర్ఓ, ఓవరాల్ ఇంచార్జ్ జి. శ్రీనివాస్ (పీడీ), ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. కిషన్ (పీడీ), వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు పీడీలు, పీఈటీలు జనగామ గురుకుల విద్యాలయం అధ్యాపక బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# అత్యంత వైభవోపేతంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

## గణపతిహెూమం,నగారసంకీర్తన,పడిపూజతోసందడిగా మారిన మండల కేంద్రం

నెల్లికుదురు డిసెంబర్20మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలో అత్యంత వైభవోపేతంగా అయ్యప్పస్వామిమహా పడిపూజకన్నులపండుగగా గ్రామస్తులందరిలోపండుగ వాతావరణాన్ని నెలకొల్పింది.శనివారంమండల కేంద్రంలోనిశ్రీ రంగనాయక స్వామి దేవాలయ ఆవరణంలో ఉదయం 6 గంటలకు గణపతి హెూమం,9 గంటలకు నగార సంకీర్తన,మధ్యాహ్నం మహా అన్నప్రసాద కార్యక్రమం,సాయంత్రంమహా పడిపూజను తొర్రూరు అయ్యప్పస్వామి ఆలయ పూజారిశివగురుస్వామి మంత్రో చ్ఛరణతో అయ్యప్పస్వామికమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. అయ్యప్ప స్వామికి ధూప దీప నైవేద్యాలతో పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో, భజనలతో,భాస్కర్ గురుస్వామి కళా బృందం ప్రత్యేక పాటలతో కనులవిందుగా పూజా కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అన్నప్రసాద దాతగా ఆకుతోట సతీష్ సుమత,పూజా సామాగ్రి దాతగాకస్తూరి సాయిలు స్రవంతి, అభిషేకధాత మాతంగిచందన రాము,అల్పాహార దాతగా కొత్త రజిత రెడ్డికొండల్ రెడ్డి సహకరించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు భూతరాజు శ్రీనివాస్, శింగరం నాగేంద్రప్రసాద్, వెంకటాచారి, కావటి కొమురెల్లి, మల్లం యాకన్న, కందగట్ల ఈశ్వర్, గొట్టిముక్కుల వెంకటరెడ్డి, మేకల మహేష్ అయ్యప్ప స్వాములు తదితరులు ఉన్నారు





# జనవరిలో జరిగే ఓసీల సింహ గర్జన విజయవంతం చేయాలి

- తెలంగాణ రాష్ట్ర ఓసీ జేఏసీ అధ్యక్షులు గోపు జయపాల్ రెడ్డి
- ఓసి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్





పరకాల, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య జనవరి నెలలో హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానం లో జరిగే ఓసీల సింహగర్జన విజయవంతం చేయాలని ఓసి సంఘాల రాష్ట్ర అధ్యక్షులు గోపు జై పాల్ రెడ్డి, ఓసి జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్ లు అన్నారు. ఓ సి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం పరకాల పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం లో వెలమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కొలుగూరిరాజేశ్వర్ రావు అధ్యక్షతన పరకాల మండల ఓ సి అగ్రకుల సంఘ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెడ్డి, వెలమ, కమ్మ, బ్రాహ్మణ, వైశ్య, మార్వాడి, కుల నాయకులు హాజరైనారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఓసి జేఏసీ అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, మాట్లాడుతూ ఓ సి లు అందరూ ఐక్యంగా ఉండాలని, ఓసి ఉద్యమాల ద్వారానే మన హక్కులను కాపాడుకోగలుగుతామని, మన పోరాటాల ఫలితంగా సాధించుకున్న 10 శాతం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లపై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టాలని తెలిపారు. జాతీయ , రాష్ట్ర స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు90 మార్కుల నుండి 70 మార్కులకు తగ్గించాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి ఆదాయ పరిమితి ఎనిమిది లక్షల నుండి పది లక్షల వరకు పెంచాలని, ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలనే సమస్యలపై జనవరి నెలలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానం హనుమకొండలో అగ్రకుల పేదల సదస్సు జరిపి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిద్దామని పేర్కొన్నారు. సమావేశానికి ఓసి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశానికి రెడ్డి, వెలమ, కమ్మ , వైశ్య మరియు బ్రాహ్మణ సంఘ నాయకులు నడిపెల్లి వెంకటేశ్వరరావు, దుబ్బ శ్రీనివాస్, కామిడిసతీష్ రెడ్డి, దగ్గు తిరుపతి రావు సూర్యదేవర సదానందం, తమ్మి శెట్టి వెంకటేశ్వర్లు , శ్రీ రామ్ రవీందర్, మాడుగుల పాపి రెడ్డి, బూచి ప్రభాకర్ రెడ్డి కాటురి రామ కృష్ణమా చార్య, ఎర్ర లక్ష్మణ్ ,ప్రదీప్ కుమార్, ఆలోని ప్రశాంత్ ,గంటా సమ్మి రెడ్డి, సతీష్, భూపతి లక్ష్మి పతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందిస్తున్న ఉపాధ్యాయుల బృందం

- దాతల ప్రోత్సాహం అభినందనీయం
- పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి



నర్సింహులపేట,డిసెంబర్20 సూర్య మేజర్ న్యూస్.దాతల ప్రోత్సాహం అభినందనీయమని నర్సింహులపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రానికి చెందిన కడుదుల చంద్రయ్య అల్లుడు చెన్నం బిక్షపతి ఆర్థిక తోడ్పాటుతో పాఠశాల 1వ,2వ తరగతి లకు చెందిన విద్యార్థులకు స్కూల్ బ్యాగులను, పెన్నులను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ విద్యను ప్రోత్సహించడానికి ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు సహాయ పడటానికి దాతల ప్రోత్సాహం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పసునూరి శ్రీనివాస్, వేముల జగన్,వడ్లూరి వేణుగోపాల్,బొల్లి కృష్ణ,ఎనమల శ్రీనివాస్, బాధ యాక సాయిలు,అజ్మీరా మోహన్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పల్లెపాలనకు కొత్త ఊపిరి!

## - రేపటి నుంచి సర్పంచుల బాధ్యతలు
## - వెక్కిరిస్తున్న అసంపూర్తి నిర్మాణాలు






భీమదేవరపల్లి, డిసెంబర్ 20 (మేజర్ న్యూస్ సూర్య): పల్లెసీమలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామ పాలనలో సర్పంచ్ పదవి అత్యంత బాధ్యతాయుతమని మరోసారి స్పష్టమవుతోంది. భీమదేవరపల్లి మండలంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులు రేపటి నుంచి పదవి పగ్గాలు చేపట్టనుండటంతో పల్లెపాలన గాడిలో పడుతుందన్న ఆశలు వెల్లువెత్తుతున్నాయి. అయితే అద్దె భవనాలు, శిథిలావస్థకు చేరిన కార్యాలయాలు, ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలు కొత్త పాలకవర్గాలకు తొలి సవాలుగా నిలవనున్నాయి. మండలంలో మొత్తం 25 గ్రామపంచాయతీలు ఉండగా, వాటిలో ఐదు జీపీల భవనాలు శిథిలావస్థకు చేరాయి. మరో మూడు గ్రామపంచాయతీ భవనాలు నిర్మాణ దశలోనే నిధుల కొరతతో నిలిచిపోయాయి. కొన్ని గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీ భవనాల్లో అరకొర వసతులతోనే పాలన సాగుతోంది. ప్రభుత్వం పలు జీపీలకు నూతన భవనాలను మంజూరు చేసినప్పటికీ, నిధుల లేమితో పనులు అర్ధాంతరంగా ఆగిపోవడం ప్రజలకు ఇబ్బందిగా మారింది. గత రెండేళ్లుగా గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో పల్లెపాలన అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించినా, నిధుల సమస్య కారణంగా గ్రామాభివృద్ధి ఆశించిన స్థాయిలో సాగలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో స్థానిక కార్యదర్శులు తమ అధికార పరిధిలో ఎలాగోలా పరిపాలనను నెట్టుకొచ్చారు. ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో తాగునీరు, వీధిదీపాలు, మురుగు కాల్వల శుభ్రత వంటి కనీస అవసరాలకూ ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. సాధారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు ఆలస్యమైనా, పాలకవర్గాలు ఉంటే సర్పంచులు, వార్డు సభ్యులు తమ పలుకుబడిని వినియోగించి తాత్కాలిక పరిష్కారాలు చూపేవారు. జిల్లా అధికారులు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీల దృష్టికి స్థానిక సమస్యలను తీసుకెళ్లి అదనపు నిధులు రాబట్టేందుకు ప్రయత్నాలు సాగేవి. అయితే పాలకవర్గాల లేమితో ఆ అవకాశాలు కోల్పోయినట్లు ప్రజలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రేపటి నుంచి సర్పంచులు బాధ్యతలు స్వీకరించనుండటంతో గ్రామాల్లో పాలన మళ్లీ ఊపందుకుంటుందన్న విశ్వాసం వ్యక్తమవుతోంది. పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి, పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు. కొత్త పాలకవర్గాలు పల్లె అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆశిస్తున్నారు.



# ఉపాధి చట్టం పేరు మార్పు దుర్మార్గం

## - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్



దేవరుప్పుల డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి తలలేని మొండెంలాగా తయారు చేస్తూ పేరు మార్చడం అత్యంత దుర్మార్గమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ అన్నారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎందుకు రద్దు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికి సగటున 50 రోజులకు మించి ఉపాధి పనులు కల్పించలేని దుస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారించలేక పోతున్నారని తెలిపారు. గ్రామాలలో వలసలు నివారించాలంటే ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించాలని డిమాండ్ చేశారు. నేటి ధరలుకు అనుగుణంగా రూ.600 కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రలో ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న అజివీక్ మిషన్ (గ్రామీణ) బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టడం మహాత్మ గాంధీ పేరును తొలగించటం చాలా దుర్మార్గమన్నారు. నూతన ఉపాధి పథకాన్ని వ్యతిరేకించాలని ఉపాధికి గ్యారెంటీ ఇచ్చే పాత చట్టాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం యాదగిరి శ్రీను లాల్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్న గంట సాత్విక్

## - పది ప్రతిభావంతులకు విమాన ప్రయాణం
## - పంచాయతీ కార్యదర్శి గంటసాత్విక్



నర్సింహులపేట,డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 565 మార్కుల కంటే ఎక్కువ తెచ్చుకుంటే విద్యార్థులను విమానంలో ఒక ప్రదేశానికి సొంత ఖర్చులతో తీసుకెళ్తానని నర్సింహులపేట మండలం అజ్మీరాతండా గ్రామ పంచాయతీ కార్యదర్శి గంటసాత్విక్ అన్నారు. పుట్టినరోజు సందర్భంగా శనివారం మండలంలోని పెద్దనాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు స్టడీ అవర్ లో స్నాక్స్ కోసం రూ.12 వేలు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన మాట్లాడుతూ.. పుట్టినరోజు వేడుకలకు కొంతమంది అనవసరమైన ఖర్చులు చేస్తారని పంచాయతీ కార్యదర్శి సాత్విక్ ప్రభుత్వ పాఠశాల పిల్లలను ప్రోత్సహించడానికి ఉపయోగించడం అభినందనీయమన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం సికిందర్ ,రాజు,లచ్చు నాయక్, నాగేష్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ప్రకృతి ఒడిలో పాఠాలు విద్యార్థులకు క్షేత్ర పర్యటనలు



నర్సింహులపేట,డిసెంబర్20 సూర్య మేజర్ న్యూస్.మండలంలోని పడమటిగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎర్ర పూర్ణచందర్ ఆధ్వర్యంలో విద్యార్థులను క్షేత్ర పర్యటనకు శనివారం తీసుకువెళ్లారు.పాఠశాలలో పేరెంట్స్,టీచర్స్ సమావేశం నిర్వహించిన అనంతరం నాలుగవ శనివారం సందర్భంగా నో బ్యాగ్ డే కార్యక్రమంను నిర్వహించారు.ఉపాధ్యాయ బృందంతో విద్యార్థులను క్షేత్ర పర్యటనకు తీసుకొని వెళ్లడం జరిగింది.విద్యార్థులకు ఆటల పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు,క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈక్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులలో పాఠ్యాంశంలోని అంశాలు సులువుగా అర్థమయ్యే రీతిలో ఉంటుందని,సృజనాత్మక పెరుగుతుందని పర్యావరణం పట్ల అవగాహన కలుగుతుందని ఈపర్యటన ద్వారా ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీనివాసు,మురళీధర్ , శేఖర్, తిరుపతయ్య,వెంకన్న సీఆర్పీలు జక్కిరవి, శేషుకుమార్, నరహరి, వీరన్న, నాగేశ్వర్‌రావు,పాఠశాల సిబ్బంది రెహనా,సఫియాబేగం పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజ్‌ను కలిసిన మహేష్



ఎనుమాముల, డిసెంబర్ 20 ,మేజర్ న్యూస్ సూర్య, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజ్‌ను శనివారం హైదరాబాద్ గాంధీ భవన్ లో వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. గత 26సంవత్సరాలుగా తాను కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానని మహేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తనపై అక్రమ కేసులు బనాయించి, బైండోవర్లు చేశారని తెలిపారు పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో తనకు నామినేటెడ్ పదవి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కాగా తన వినతిపై ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సానుకూలంగా స్పందించారని, పార్టీ ముఖ్య లతో మాట్లాడి రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పోస్ట్ ఇప్పిస్తానని హామీ ఇచ్చినట్లు మహేష్ తెలిపారు.